

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 2 | మార్చి | 2026 | పేజీలు : 19




## మల్లూరు దేవాలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తాం

టెంపుల్ టూరిజం ప్రాంతంగా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

స్వామి వారిని మంత్రి సీతక్కతో కలిసి దర్శించుకున్న పొంగులేటి

మంగపేట, మార్చి 1, సూర్య (మేజర్ న్యూస్): మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి దనసరి అనసూయ సీతక్క , మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మిగతా 2లో..

## ఈద్గా అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

రాష్ట్ర పర్యావరణ, అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్లు చాహత్ బాజ్ పాయ్, డాక్టర్ సత్య శారద లతో కలిసి వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

వరంగల్, మార్చి 1, మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ 11వ డివిజన్ పరిధి జెమినీ థియేటర్ సమీపంలోని ఈద్గాలో చేపట్టిన అభివృద్ధి పనులను రంజాన్ పర్వదినానికి ముందే పూర్తి చేయాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆదివారం వరంగల్ ఎంజీఎం సర్కిల్ లో శిశు సంరక్షణ ప్రతిబింబించే విధంగా 35 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ప్రతిమను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. అదేవిధంగా మత్వాడ ఈద్గాలో కోటి రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను మేయర్ గుండు సుధారాణి, మిగతా 2లో..



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు



పేదోడి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

మంజూరు చేసిన ఇండ్లను త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలి

మంత్రి దనసరి అనసూయ సీతక్క

4 లో

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరు యువకులు దుర్మరణం



2 లో

## మడికొండలోని నూతన పోలీస్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన డిజిపి



8 లో




# మల్లూరు దేవాలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తాం

మొదటి పేజీ తరువాయి..

పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు , పినపాక శాసన సభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో, డోలు వాయిద్యాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ పూజారులు మంత్రులకు, శాసన సభ సభ్యులకు ఆలయ విశిష్టతను వివరించి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరియు మంత్రి సీతక్క మీడియా తో మాట్లాడుతూ మల్లూరు గుట్టలో స్వయంభుగా వెలసిన శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు . ములుగు ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రాలు నెలవై ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి , ప్రజా ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా మేడారం జాతరను అద్భుతంగా 200 సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా ఉండే విధంగా అభివృద్ధి చేసుకొని, మహా జాతరను గత నెల చివరిలో విజయవంతం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా గోదావరి పరివాహక ప్రాంతాల్లోని దేవాలయాలను బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని వాటికి సంబంధించిన పనులు కూడా త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ , ఎస్ పి సుధీర్ రామనాథ్ కేకన్ , అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి మరియు స్థానిక ఎంఆర్ ఓ తోట రవీందర్, ఎస్ ఐ సూరి, ఎంపిడిఓ భద్రు తదితరులు పాల్గొన్నారు.











## ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరు యువకులు దుర్మరణం



కమలాపూర్ మార్చి 01 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం లోని లక్ష్మీపూర్ గ్రామం వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ కి తాకి ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన యువకులు శనిగరం గ్రామానికి చెందిన నవీన్ కుమార్,నాగరాజు లుగా గుర్తించిన స్థానికులు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతి దేహాలను పోస్టుమార్టం నిమిత్తం పరకాల ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలను పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇద్దరు యువకుల మృతి తో శనిగరం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాదం జరిగిన చోటకు చేరుకున్న మృతి చెందిన యువకుల స్నేహితులు వారిని అలా చూసి బోరున విలపించారు. నిన్న రాత్రి వరకు మాతో నవ్వుతూ కనిపించిన మీరు ఇలా రోడ్డు పై రక్తపు మడుగులో కనిపిస్తున్నారు ఏంటి అంటూ గుండెలు బాదుకున్నారు. స్నేహితుల రోదనలతో లక్ష్మీపూర్ గ్రామస్థులు,ప్రయాణికులు కన్నీరుపెట్టుకున్నారు.

# ఈద్గా అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయ్, డాక్టర్ సత్య శారద లతో కలిసి మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈద్గా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యే విధంగా మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించాలని సూచించారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ గత రంజాన్ పర్వదినానికి ముందు ముస్లిం పెద్దలు కోరిన విధంగా మట్వాడ, ఎల్బీనగర్ ఈద్గాలలో అభివృద్ధి పనులను తీసుకువచ్చామని అన్నారు. ఈద్గాలో అభివృద్ధి పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పనులు తొందరగా పూర్తి కావాలని పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనుకున్న తేదీలోగా పనులను పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజు అభివృద్ధి సంక్షేమాలకు ముందడుగు వేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.





# జనగామలో నూతన భరోసా కేంద్రం ప్రారంభం

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, మార్చి 01, మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర డీజీపీకి కమిషనరేట్ అధికారులు పూల మొక్కతో ఘన స్వాగతం పలికారు. అనంతరం భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, నూతన భవనాన్ని ప్రారంభించారు. కేంద్రంలో బాధిత మహిళలు, బాలికలకు సేవలందించేందుకు ఏర్పాటు చేసిన గదులు, సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, మహిళలు, బాలికలు లైంగిక వేధింపులు, గృహ హింస వంటి ఘటనలకు గురైనప్పుడు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన, విశ్వసనీయ వాతావరణంలో సమగ్ర సేవలు అందించేందుకే భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కమిషనరేట్ మరియు జిల్లా కేంద్రాల్లో భరోసా కేంద్రాల స్థాపన ద్వారా బాధితులకు మానసిక పరామర్శ, పోలీస్ సహాయం, వైద్య సేవలు, న్యాయ సహాయం, సహాయ నిధి తదితర సేవలు ఒకే చోట అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.మహిళల భద్రతే భరోసా కేంద్రాల ముఖ్య ఉద్దేశమని డిజిపి తెలిపారు.






**జనగామ జిల్లా షీ టీం విభాగం ప్రారంభించిన డిజీపీ ...**

మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టెందుకు జనగామ పట్టణలో నూతనంగా షీ టీం ఏర్పాటు చేయడమైందని డిజిపి వెల్లడించారు. కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఈస్ట్, సెంట్రల్ జోన్ డీసీపీలు అంకిత్ కుమార్, కవిత, ఏ. ఎస్పీ శుభంతో పాటు వెస్ట్ జోన్ పరిధిలోని అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





## భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన డిజిపి శివధర్ రెడ్డి

### డిజిపి కి, సి. పి కి పుష్పగుచ్చం అందించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, మార్చి 01, మేజర్ న్యూస్: జనగామ ఏసిపి కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన భరోసా కేంద్రాన్ని ఆదివారం తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ప్రారంభించారు. భరోసా కేంద్రాన్ని ప్రారంభోత్సవానికి వచ్చిన డిజిపి శివధర్ రెడ్డి, సిపి సన్ ప్రీత్ సింగ్ కు జిల్లా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పుష్పగుచ్చం అందజేశారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.







### సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను పక్కా గా అమలు చేయండి నగర మేయర్ గుండు సుధారాణి



వరంగల్ టౌన్, మార్చి 01, మేజర్ న్యూస్ సూర్య: నగరం లో నీటి సరఫరా లో ఇబ్బందులు తలెత్తకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను పక్కా గా అమలు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. వరంగల్ పరిధి లోగల మట్టేవాడ వాటర్ ట్యాంక్ లో ఆదివారం మేయర్ క్షేత్ర స్థాయిలో ఆకస్మికం గా తనిఖీలు చేపట్టి నీటి సరఫరా తీరు ను అధికారులను అడిగి తెలుసుకుని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సరఫరా లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఇందుకు అవసరమైన సిబ్బంది తో పాటు సామాగ్రిని అందుబాటు లో ఉంచుకుంటూ నిర్దేశించిన సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం గా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.అనంతరం నీటి సరఫరా విధానాన్ని ప్రత్యక్షం గా తెలుసుకోవడానికి మేయర్ మట్టే వాడ తో పాటు ఎస్సి కాలనీ ప్రాంతాల్లో నేరు గా పర్యటించి దెబ్బతిన్న వాల్వ్ లతో పాటు బోర్ వెల్ లకు వెంటనే మరమత్తులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో డిఈ లు సతీష్ , మొజామిల్ రవీందర్, వర్క్ ఇన్స్పెక్టర్ కంటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

ఏటూరునాగారం. మార్చి 1.మేజర్ న్యూస్ సూర్య: అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, ప్రజా ప్రభుత్వం పేదవారికి కలలను సాకారం చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ఏటూరు నాగారం మండలం కేంద్రంలోని ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ ఫంక్షన్ లో మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., తో కలిసి ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామానికి చెందిన 90 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, ఏటూరు నాగారం మండలనికి చెందిన 38 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సంద ర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని పేదవాడి కలను సకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మంజూరు చేసిన ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణం పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. కొండాయి గ్రామంలో పార్టీలకు అతీతంగా 90 మందికి ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, 16 కోట్ల రూపాయల నిధులతో పటిష్టంగా అత్యంత నాణ్యత ప్రమాణాలతో వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మహిళా సంఘం లో సభ్యురాలుగా ఉంటే ఇంటి నిర్మాణానికి తక్షణమే లక్ష రూపాయల రుణాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. కొం డాయి గ్రామం జంపన్న వాగు పరివాహక ప్రాంతంలో ఉన్నందున మంజూరు అయిన ఇండ్లను సురక్షిత ప్రాంతంలో నిర్మించుకోవాలని లబ్ధిదారులకు మంత్రి సూచించారు. ప్రభుత్వం ములుగు ప్రాంతాన్ని గతంలో ఎన్నడూ లేనటువంటి విధంగా సంక్షేమ పథకాలకు అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఈ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం ఏటూరు నాగారం మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ తో కలిసి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ఎవరైనా బాల్యవివాహాలు చేయడానికి, చేసుకోవడానికి సిద్ధపడిన జైలు శిక్షతో పాటు కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,డి పి ఓ వెంకయ్య, హౌసింగ్ పీడీ ఎస్.సూర్యనారాయణ, ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# పార్టీ జెండా లేకుండా ప్రభలను తరలించాలి

**ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలి**

**ప్రభ బండ్ల వద్ద డీజే లు నిషేధం**

**ప్రభల తరలింపులో గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు**

**భక్తుల దర్శనానికి ఇబ్బందులు ఉండొద్దు**

**వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి - అంకిత్ కుమార్**

**పలు పార్టీలకు చెందిన నాయకులతో డిసిపి సమీక్షా సమావేశం**

గీసుగొండ మార్చి 01మేజర్ న్యూస్ (సూర్య): రాజకీయ పార్టీ జెండాలతో ప్రభ బండ్లు ఏర్పాటు చేయొద్దని ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ హెచ్చరించారు. ఆదివారం కొమ్మాల దేవస్థానం వద్ద పలు పార్టీ నాయకులతో డీసీపీ అంకిత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గీసుగొండ సీఐ విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో పలు పార్టీ నాయకులు ప్రభ బండ్లు ప్రారంభించే ప్రదేశాన్ని డీసీపీ పరిశీలించారు.అనంతరం డీసీపీ మాట్లాడుతూ ప్రభ బండ్లుకు కేటాయించిన స్థలంలో తయారు చేసుకోవాలని,ప్రభ బండికి - బండికి మధ్య దూరం కనీసం 100 మీటర్ల ఉండాలని డీసీపీ అంకిత్ కుమార్ సూచించారు.ప్రభ బండ్ల పై రాజకీయ పార్టీ జెండాలు పెట్టొద్దని,ఏ వ్యక్తి లేదా ఇతరులను కించపరిచే లేదా రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు, నినాదాలు,హావభావాలు ప్రదర్శించరాదన్నారు.ప్రభ బండ్లకు డీజే బిగించరాదని,పూర్తిగా నిషేధమన్నారు.ఎవరైనా కావాలనుకుంటే పరిమితులకు మించకుండా సౌండ్ సిస్టం పెట్టుకోవాలని తెలిపారు.ప్రభ బండ్లు అధిక ఎత్తు ఉంటే ఎటువంటి ప్రమాదాలు లేదా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేనన్నారు. ప్రభ బండ్ల మార్గంలో ఎలక్ట్రికల్ వైర్లు ఉండవచ్చని, అటువంటి వాటి వల్ల ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ప్రభ బండ్లుకు జనరేటర్ లేదా కరెంటు వాడినట్లయితే సరైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభ బండ్లు తయారీ సమయంలో,వాటిని అర్హత కలిగిన వారితో తనిఖీ చేయించుకొని సరిగా ఉండేలా చూసుకోవాలని,ప్రభ బండ్లు మార్గంలో,ట్రాఫిక్కు అంతరాయం కలిగించకూడదని,అంబులెన్సు మరియు ఇతర అత్యవసర వాహనాలకు తప్పనిసరిగా దారి ఇవ్వాలని సూచించారు.ఏవైనా అనివార్య కారణాల వల్ల ప్రభ బండ్లుకు అనుకోకుండా అంతరాయం కలిగితే, ప్రత్యామ్నాయ ప్రణాళికను ఏర్పాటు తీసుకోవాలన్నారు.ప్రభ బండ్ల ప్రారంభం నుండి అవి పూర్తయి నిష్క్రమించే వరకు నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాలని,ప్రభ బండ్ల శ్రేణిలో పాల్గొనే వ్యక్తులు మద్యం సేవించకుండా ఉండే విధంగా చూసుకుంటూ ఎటువంటి అలజడులు,అల్లర్లు జరగకుండా ఇతరుల భద్రతకు ఎలాంటి విఘాతం వాటిల్లకుండా చూసుకోవాలని తెలిపారు.ప్రారంభం నుండి చివరి వరకు ప్రభ బండ్ల ర్యాలీని సీసీటీవీ మరియు పోలీస్ వీడియో కెమెరా పర్యవేక్షణ ఉంటుందని,అంతేకాక ఈ కార్యక్రమం స్పెషల్ బ్రాంచ్,ఇంటలిజెన్స్ నిఘా ఉంటుందని అన్నారు.ప్రభ బండ్లు,ఇతర వ్యక్తుల వద్ద ఎటువంటి మారణాయుధాలను కానీ లేదా పేలుడు పదార్థాలను కలిగి ఉండరాదన్నారు. ప్రభ బండ్లు ఒకరి వెనుక ఒకరు మాత్రమే వెళ్ళవలసి ఉంటుంది అలా కాదని ముందు వ్యక్తిని క్రాస్ చేసి ముందుకు వెళ్లే ప్రయత్నం చేయకూడదన్నారు.ప్రభ బండ్లు నిర్వాహకులు ప్రభ బండ్లు ఊరేగింపును విజయవంతంగా నిర్వహించడానికి,పూర్తి చేయడానికి పోలీసు శాఖ,రెవెన్యూ శాఖ, ఎండోమెంట్స్ విభాగం,విద్యుత్ శాఖ, అన్ని ఇతర సంబంధిత విభాగాలతో పూర్తిగా సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో కొండా,రేవూరి వర్గాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.





## చంద్రగ్రహణం సందర్భంగా

# ఆలయాలు ద్వారా బంధనం

మహాదేవపూర్ మార్చి 1. మేజర్ న్యూస్ సూర్య: చంద్ర గ్రహణం సంద ర్భంగా మహాదేవపూర్ మండల కేంద్రంలోని సిద్దేశ్వర ఆలయం, శివాలయం, తో పాటుబొమ్మాపూర్ వద్ద శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయాలు మంగళవారం ద్వారాబంధనం చేయబడుతున్నట్లు వెంకటేశ్వర స్వామి ఆలయ పూజారి నవీన్ తెలిపారు. మందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో మంగళవారం జరగాల్సిన డోలోత్సవం కార్యక్రమా న్ని తిరిగి బుధవారం సంప్రోక్షణ అనం తరం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.



## నేడు శుభానంద దేవి

# ముక్తేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



కాళేశ్వరం మార్చి 1 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరం లో నేడు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. సోమవారం ఉదయం 10 .30 గం.లకు శుభానంద దేవి ముక్తేశ్వర ప్రధాన ఉత్సవమూర్తులకు ఈ వేడుక జరుగుతుందని ఆలయ ఈవో మహేష్ తెలిపారు. మహాశివరాత్రి అనంతరం వచ్చే 16 రోజుల పండుగను పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కళ్యాణం అనంతరం మధ్యాహ్నం 1గంటకు అన్న సమారాధన కార్యక్రమం కలదని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# అంగరంగ వైభవంగా తిరుమలనాథ స్వామి కల్యాణం

**స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కడియంశ్రీహరి**

**స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు భారీగా తరలివచ్చిన భక్తులు**

**గోవింద నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం**

**తిరుమలనాథ స్వామి ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానన్న ఎమ్మెల్యే కడియం**





స్టేషన్ ఘనపూర్, మార్చి 01,మేజర్ న్యూస్ (సూర్య): స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని శ్రీ తిరుమలనాథ స్వామి వారి కళ్యాణం ఆదివారం అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని కన్నులారా వీక్షించారు.ఈమహోత్సవంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికీ ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ తిరుమలనాథ స్వామి వారికీ కళ్యాణ పట్టు వస్త్రాలు సమర్పించి వేడుకను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ తిరుమలనాథ కళ్యాణమహోత్సవానికి హాజరై స్వామి పట్టు వస్త్రాలు సమర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. తిరుమలనాథ స్వామి ఆశీస్సులతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ శాంతులతో ఉండాలని ప్రార్థించారు. రానున్న రోజులలో ఈ ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన వసతులు కల్పించే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నీల నర్సింహులు, ఈఓ వంశీ, మార్కెట్ కమిటీ చైర్మన్





జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, వైస్ చైర్మన్ నీల రాజమ్మ గట్టయ్య,ఆలయ కమిటి వైస్ ఛైర్మెన్ తాటికొండ హోటల్ యాదగిరి, డైరెక్టర్లు గట్టు ప్రశాంత్, మునిగెల కుమారస్వామి, గుగులోత్ లత, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పునరుద్ధరించిన పోలీస్ అతిథి గృహాన్ని ప్రారంభించిన డీజీపీ

హనుమకొండ, మార్చి 01, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరమ్మతులు చేసి అభివృద్ధి చేసిన పోలీస్ అతిథి గృహాన్ని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి . శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. హన్మకొండ పోలీస్ గెస్ట్ హౌస్ కు చేరుకున్న డిజిపి వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన డిజిపి అనంతరం పునరుద్ధరించిన ఆధునిక సదుపాయాలతో రూపొందించిన పోలీస్ అతిథి గృహాన్ని ప్రారంభించారు.





పోలీస్ శాఖ అధికారుల, అతిథుల వసతి సౌకర్యాలను మెరుగుపరచే దిశగా ఈ అతిథి గృహం పునర్నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలతో, సౌకర్యవంతమైన వాతావరణంలో రూపొందించిన అతిథి గృహం భవిష్యత్లో శాఖకు మరింత ఉపయోగకరంగా ఉండనుందని డిజిపి తెలిపారు. కార్యక్రమంలో కమిషనరేట్కు చెందిన డీసీపీలు అంకిత్ కుమార్, కవిత, శుభం నాగ్, అదనపు డీసీపీ లు రవి, శ్రీనివాస్, సురేష్ కుమార్, తో పాటు ఏసీపీలు ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ఆత్మ చైర్ పర్సన్ గా మంత్రి సీతక్క సమక్షంలో

# ప్రమాణ స్వీకారం చేసిన కర్ల అరుణ



ఏటూరునాగారం. మార్చి 1.మేజర్ న్యూస్ సూర్య : ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన కర్ల అరుణని ఆత్మ కమిటీ చైర్మన్ గా 22 మంది సభ్యులతో నూతన కమిటీ ఏర్పాటు చేయగా ఆదివారం రోజున వారి ప్రమాణస్వీకారం కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొని కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేపించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వ్యవసాయ శాఖకి సంబంధించిన ఆత్మ కమిటీ నూతన పాలకవర్గానికి మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు.నూతనంగా ఎన్నికయిన కమిటీ సభ్యులు రైతుల సమస్యల పట్ల సమిష్టిగా నిర్ణయాలు తీసుకుని రైతులకు సహకరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి జిల్లా సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు చైర్మన్లు డైరెక్టర్లు



అనుబంధ సంఘాల నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళ లో భూపాలపల్లి ఎస్ఐ దంపతుల పూజలు

గణపురం రూరల్ మార్చ్ 01 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో భూపాలపల్లి ఎస్ ఐ మచ్చ సాంబమూర్తి సుచరిత దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగ రాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు నాగరాజు ఎస్ఐ దంపతులను కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.







### బాధిత కుటుంబానికి యువ శక్తి యూత్ ఆర్థిక సహాయం

రాయపర్తి మార్చి 1 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనికి చెందిన గారే సోమ నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం బాధిత కుటుంబాన్ని యువ శక్తి యూత్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి 8300 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. సోమ నరసమ్మ కుటుంబానికి యువశక్తి యూత్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో యూత్ అద్యక్షుడు గారే వెంకట స్వామి,గౌరవ అధ్యక్షులు గారే సందీప్,మాచర్ల పరమేశ్, గారే కుమార్, గారే శ్రీనివాస్,మాజి సర్పంచ్ గారే నర్సయ్య, గారే మహేందర్, గారే సంపత్,గారే కృష్ణ, గారే దయాకర్, గారే కృష్ణ, గారే రాకేష్,గారే రవీందర్, గారే సమ్మయ్య, గేట్ ఐలోని,గారే ఎల్లయ్య,గారే వినయ్,గారే సదిరపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించలి

**ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు**

**కాకుల మర్రి లక్ష్మీ నరసింహారావు**




ఏటూరునాగారం. మార్చి 1.మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లాలోని గోవిందరావుపేట ఏటూరునాగారం మంగపేట మండలాల్లో వడగండ్ల వానతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించినప్పటికీ సంవత్సరం గడిచినప్పటికీ ఇప్పటివరకు చెల్లింపులు జరగకపోవడం సిగ్గుచేటు అని కాకులమర్రి లక్ష్మణ్ బాబు మండిపడ్డారు.ఆయన మాట్లాడుతూ,రైతుల కష్టాలను మాటల్లోనే పరిమితం చేయడం తగదు. ప్రకటించిన నష్టపరిహారాన్ని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలి. ఇప్పటికే అప్పుల భారంతో ఉన్న రైతులను మరింత ఇబ్బందులకు గురిచేయడం అన్యాయం. ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి తక్షణ చర్యలు తీసుకోవాలి, అని తీవ్రంగా విమర్శించారు. మంత్రులు నియోజకవర్గంలో పర్యటనలు చేస్తున్నారు తప్ప ఇప్పటివరకు వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకపోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు ఇప్పటికైనా మంత్రులు మేల్కొనిరైతులకు నష్టపరిహారం చెల్లించాలి లేనిపక్షంలో రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని కూడా హెచ్చరించారు.

## ప్రజల పక్షాన నిలిచేది కమ్యూనిస్టులే

**సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 01 మేజర్ న్యూస్:నిత్యం ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టు లేనని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు.ఆదివారం భూపాలపల్లి మండలంలోని గొల్ల బుద్ధారం గ్రామంలో ఇంటింటా సిపిఐ ప్రచారం నిర్వహించి, సిపిఐ పార్టీ సభ్య త్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. అటవీ గ్రామా లలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కమిటీలు వేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. అటవీ గ్రామాల్లో అసైన్మెంట్ భూములు ఇచ్చి వాటికి సాగునీరు అందించడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. అసైన్మెంట్ భూములకు పట్టాలిచ్చి వాటికి విద్యుత్తు సౌకర్యం కల్పించి సాగునీటి ని అందించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.గ్రామంలో ఇంకా మట్టి రోడ్లు దర్శనమిస్తున్నాయని, గ్రామాలలో సిసి రోడ్లు ఏర్పాటు చేసి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేయాలని తెలిపారు. ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలపై దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి పరిష్కరించేంతవరకు పోరాడుతామని ఈ సందర్భంగా రాజ్ కుమార్ హెచ్చరించారు. ఇంటింటి ప్రచార కార్యక్రమం లో భాగంగా గ్రామ ప్రజలు సిపిఐ పార్టీలో సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గురిజపెల్లి సుధాకర్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు గంగవరం శ్రీనివాస్,భూపాలపల్లి మండల కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు కుడుదల వెంకటేష్, పక్కల సమ్మయ్య, బోయ రాజయ్య, అంబాలసాంబయ్య, అంబాల లక్ష్మణ్, రవి, సావిత్రి, తేజ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్న ప్రభుత్వం

**రాష్ట్ర పర్యావరణ, అటవీ,**
**దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**
**అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న మంత్రి**







వరంగల్, మార్చి 01, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలోని నిరుపేదల సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సాకారం చేస్తుందని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఆదివారం బల్దియా పరిధి 11 వ డివిజన్ లో మునిసిపల్ సాధారణ నిధులు కోటి రూపాయల వ్యయం తో మత్వాడ ఈద్గా పునరుద్ధరణ పనులకు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహాత్ బాజ్ పాయి, లతో కలసి శంకుస్థాపన చేశారు. వరంగల్ నగరంలోని ప్రముఖ కూడలి ఎం జి ఎం జంక్షన్ వద్ద రూ. 35 లక్షల వ్యయంతో నిర్మించిన తల్లి చేతి తొడుగులో శిశువు శిశు సంరక్షణ ప్రతిమను నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి మంత్రి ఆవిష్కరించారు. అదే విధంగా బల్దియా పరిధిలోని 40వ డివిజన్లో స్టాంప్ డ్యూటీ నిధులు రూ. 1.40 కోట్లు వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, ఉర్స్ స్మశానవాటిక, అసంపూర్తిగా ఉన్న గౌడ సంఘ భవనం, మైనారిటీ కమ్యూనిటీ హాల్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. అదేవిధంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని జీడబ్ల్యూఎంసీ పరిధి 12వ, 33వ డివిజన్లలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. దేశాయిపేట్ తుమ్మలకుంట ప్రాంతానికి చెందిన లబ్ధిదారులు ఆడెపు కల్పన–ప్రవీణ్ కుమార్ దంపతులకు, అలాగే పెరకవాడలోని నరహరిశెట్టి రమాదేవి కుటుంబ సభ్యులకు మంత్రి స్వయంగా నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటి పునాదిపై కొత్త ఆశలు నాటుకున్న ఈ క్షణాలు కుటుంబ సభ్యులను భావోద్వేగానికి గురిచేశాయి.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వరంగల్ పశ్చిమ మరియు తూర్పు నియోజకవర్గాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు ప్రజల ఇంటింట సౌభాగ్యాన్ని అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ హయాంలో నిర్మించిన ఇండ్లు ఇప్పటికీ గ్రామాల్లో కనిపిస్తాయని, అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా గృహనిర్మాణ కార్యక్రమాలు జరిగాయని అన్నారు. ఆ తర్వాత పేదల ఇళ్లపై పెద్దగా దృష్టి పెట్టలేదని, తిరిగి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో సంవత్సరానికి 3,500 ఇండ్ల చొప్పున మంజూరుచేస్తున్నామని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. లబ్ధిదారుల ఎంపికపూర్తి పారదర్శకతపాటిస్తున్నామని, ప్రతి సోమవారం నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు చెల్లిస్తున్నామని తెలిపారు. తక్కువ స్థలం ఉన్న వారికి కూడా ఇల్లు మంజూరు చేసే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. సొంతిల్లు కేవలం గోడలు, పైకప్పు మాత్రమే కాకుండా భద్రత, గౌరవం, భవిష్యత్తుపై నమ్మకం అని మంత్రి తెలిపారు. మహిళలకు గృహ హక్కు కల్పించడం ద్వారా కుటుంబ స్థిరత్వం పెరుగుతుందని అన్నారు. కార్యక్రమాలలో కార్పొరేటర్లు మారుపల్ల రవి, ముష్కమల్ల అరుణ సుధాకర్, ఉమా దామోదర్ యాదవ్, విజయలక్ష్మి సురేందర్,జిల్లా ఇంచార్జి హౌసింగ్ పిడీ వాణిశ్రీ , డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, తహశీల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్ ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





# ఎఐని అడ్డుపెట్టుకుని తప్పించుకుంటున్న కడియం శ్రీహరి

**అంబేద్కర్ సాక్షిగా, రాజ్యాంగంపై ప్రమాణం చేయాలి**

**కడియం ఏ పార్టీలో ఉన్నాడో ప్రజలకు స్పష్టం చేయాలి**

**పాత కాంగ్రెస్ నాయకులకు అన్యాయం చేస్తున్న కడియం**

**బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**



స్టేషన్ ఘనపూర్, మార్చి 01,మేజర్ న్యూస్ (సూర్య):కాంగ్రెస్ పార్టీలో చేరానని తానే మీడియా ద్వారా తెలిపిన కడియం శ్రీహరి ఎఐని అడ్డుపెట్టుకుని తప్పించుకుంటున్నాడని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య విమర్శించారు.ఆదివారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో రాజయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. కడియం శ్రీహరి ఏఐని అడ్డుపెట్టుకుని ప్రజలు ఇచ్చిన తీర్పును అవమానపరడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పు అత్యంత పవిత్రమని, దానిని వక్రీకరించే ప్రయత్నాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు అని పేర్కొన్నారు. నిజంచెప్పే ధైర్యం లేకపోతే సాంకేతికత వెనుక దాక్కోవద్దని వ్యాఖ్యానించారు.కడియం శ్రీహరి అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నో దశాబ్దాలుగా రిజర్వేషన్ల ప్రయోజనం పొందుతూ అనేక పదవులు అనుభవించిన ఆయన అంబేద్కర్ సాక్షిగా ప్రమాణం చేసి తాను ఏ పార్టీలో ఉన్నాడో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్రజల విశ్వాసానికి ద్రోహం చేసే రాజకీయాలు ఎక్కువ రోజులు నిలవవని హెచ్చరించారు.ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ తీసుకువచ్చారని గుర్తు చేశారు. రాజ్యాంగం పేరుతో మాట్లాడేవారు ముందుగా చట్టాన్ని గౌరవించాలని అన్నారు. రాజ్యాంగ విలువలు కేవలం మాటల్లో కాకుండా ఆచరణలో కనిపించాలన్నారు.స్పీకర్ వద్ద తప్పించుకుంటాననే ధీమా వదిలేయాలని, ఇప్పటికే హైకోర్టులు స్పష్టమైన తీర్పులు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టు ముందు ఎవరూ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. చట్టం ముందు అందరూ సమానమని, న్యాయ వ్యవస్థపై తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు.ఖబర్దార్ కడియం శ్రీహరి చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరు. ప్రజాస్వామ్యాన్ని అవమానించే ప్రయత్నాలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఘాటు హెచ్చరిక జారీ చేశారు. కడియంకు చీము నెత్తురు ఉంటే బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్నికల్లో నిలబడి గెలవాలని సవాల్ విసిరారు.పాత కాంగ్రెస్ పార్టీ నాయకులను పక్కనపెట్టి తన అనుచరులకు నామీనేటెడ్ పదవులు ఇస్తున్నాడని ఆరోపించారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు పొన్న రాజేష్, చల్లా రమ్యరఘురెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటి అధ్యక్షుడు కనకం గణేష్, మాజీ మార్కెట్ వైస్ ఛైర్మెన్ చల్లా చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్, మాజీ జడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు,నాయకులు మారపల్లి ప్రసాద్,శీలం శ్యామ్,రాజన్ బాబు, చింత శ్రీనివాస్, గుండె మల్లేష్, ఆకారపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు మంత్రి పొంగులేటి చిరు సన్మానం



వెంకటాపురం నూగూరు మార్చి 1 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలో కాఫీడ్ సమస్త ఆవరణంలో ఆదివారం రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ లకు జరిగిన పంచాయతీ ఎన్నికలలో వెంకటాపురం వాజేడురెండు మండలాలలో కాంగ్రెస్ పార్టీ పక్షాన నూతనంగా గెలిచిన సర్పంచులకు ఉపసర్పంచ్ లకు రాష్ట్ర మంత్రివర్యులు రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సత్కరించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపి, గ్రామాల అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా శక్తివంచన లేకుండాపని చేయాలని, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్





భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాజీ ఎమ్మెల్యే బాలసాని లక్ష్మీనారాయణ వ్యవసాయమార్కెట్ చైర్మన్ ఇరుప శీను పిఏసిఎస్ మాజీ చైర్మన్ చిడెం మోహన్ రావు ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు భద్రాచలం కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు చిడం సాంబశివరావు (శివ) యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెం సాయి సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు అధికారులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





## మాదిగ అమరవీరుల కు ఘన నివాళి



తొర్రూర్ మార్చి 1 మేజర్ న్యూస్ (సూర్య) : మాదిగ రిజర్వేషన్ పోరాటంలో అమరులైన, అమరవీరులకు ఘన నివాళి అర్పించారు. ఆదివారం తొర్రూర్ మండలంలో స్థానిక విశ్రాంతి భవనంలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా తొర్రూర్ ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ మంద యాకమల్లు మాదిగ మాట్లాడుతూ ప్రాణ త్యాగం చేసిన అమరులకు యావత్ జాతి నివాళులర్పించాలన్నారు. 1994 జులై 7 ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ప్రారంభించి అనేక పోరాటాలు జరిగాయని ఆ పోరాటంలో అనేకమంది అమరుల య్యారని, వారి త్యాగ ఫలితమే ఏబిసిడి వర్గీకరణ సాధించుకున్నామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ సాధించిన ఏబిసిడి వర్గీకరణ అమరవీరుల త్యాగాలకు అంకితం చేస్తానని చెప్పడం జరిగింది తెలిపారు.ఆవిర్భావం నాటి నుంచి ఇప్పటివరకు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో కొనసాగిన ఉద్యమము ఉద్యమం సాధించిన ఫలితాలను గుర్తు చేశారు ఉద్యమంలో ప్రాణాలర్పించిన వారి ఆశయాలను కృష్ణ మాదిగ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రవీణ్ మాదిగ, రాము రవీందర్ శ్రీనివాస్ శ్యామ్ రాములు సోమయ్య వినయ్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

# మడికొండలోని నూతన పోలీస్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన డిజిపి

కాజీపేట, మార్చి 1, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ నిర్వహణలో మడికొండలోని పోలీస్ శిక్షణ కేంద్రం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ను తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు.పోలీసు సిబ్బంది సంక్షేమం , వాహనాల నిర్వహణలో సౌలభ్యం కల్పించడం లక్ష్యంగా పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలకు చెందిన అధికారిక వాహనాల ఇంధన అవసరాలను ఈ ఫిల్లింగ్ స్టేషన్ ద్వారా సకాలంలో, నాణ్యమైన సేవలతో తీర్చనున్నట్లు వెల్లడించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సహకారంతో అత్యాధునిక సదుపాయాలతో ఫిల్లింగ్





స్టేషన్ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇంధన సరఫరాలో పారదర్శకత, సమయ పా లన, మరియు సమర్థవం తమైన నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కార్యక్రమం లో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, సెంట్రల్ జోన్ డీసీపీలు కవిత, అంకిత్ కుమార్, ఏ.ఎస్పీ శుభం, అదనపు ఏసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్,కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, యం. టి. ఏసీపీ అంతయ్య, సురేంద్ర, ఇండియన్ అయిల్ ఇంచార్జ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి శుద్ధి కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, మార్చి 01, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధి కేంద్రాలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.నాయిని విశాల్ ట్రస్ట్, బాల వికాస్ సంయుక్త ఆధ్వర్యంలో 54వ డివిజన్ పోచమ్మకుంట, 4వ డివిజన్ జ్యోతిబసు నగర్ ప్రాంతాల్లో కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్లాంట్ లను ఎమ్మెల్యే నాయిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల మౌలిక అవసరాల్లో తాగునీరు అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో స్వచ్ఛమైన నీటి కొరత ఉన్నదని గుర్తించి, ప్రైవేట్ సంస్థల సహకారంతో ఈ శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజారోగ్యం పరిరక్షణలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో పేద , మధ్యతరగతి కుటుంబాలు తక్కువ ఖర్చుతో నాణ్యమైన తాగునీరు పొందేలా ఈ ప్లాంట్లు ఉపయోగపడతాయని చెప్పారు. ప్రజలు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, పరిశుభ్రతను పాటించాలని పిలుపునిచ్చారు.అడిగిన వెంటనే స్పందించి సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చిన టవంటు టెక్నాలజీ , బాల వికాస్ సభ్యులకు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి, ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని మరిన్ని ప్రాంతాల్లో కూడా ఇలాంటి మంచినీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ దేవన శేషా రెడ్డి,బాల వికాస్ సంస్థ డైరెక్టర్ షౌరెడ్డి,యువ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి మరియు ఆయా డివిజన్ ల ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా రాజయ్య అడ్వాన్స్ పుట్టిన రోజు వేడుకలు



స్టేషన్ ఘనపూర్, మార్చి 01,మేజర్ న్యూస్ (సూర్య):నేటి బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పుట్టిన రోజును పురస్కరించుకునిఆదివారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు శీలం శ్యామ్, కంటెస్టెడ్ కౌన్సిలర్ జబ్బార్ ఆధ్వర్యం లో అడ్వాన్స్ పుట్టిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రాజయ్య చేత కేక్ కట్ చేయించి అయనకు అడ్వాన్స్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగానాయకులు ఆయనకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగాపార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ, రాజయ్య ప్రజాసేవలో ఎప్పుడూ ముందుంటారని, నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడా రు. వేడుకల్లో కౌన్సిలర్లు పొన్న రాజేష్, చల్లా రమ్యరఘురెడ్డి,బీఆర్ఎస్ ము న్సి పాలిటీ అధ్యక్షుడుకనకం గణేష్, మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్ ,మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, నాయకులు రాజన్ బాబు మారపల్లి ప్రసాద్,గుండె మల్లేష్, ఆకారపు అశోక్, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## విద్యా కమిషన్ నివేదిక ప్రభుత్వ పాఠశాలల మనుగడకు ప్రమాదకరం

### స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయు )రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్



ములుగు,మార్చి 01(మేజర్ న్యూస్ సూర్య ): రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యా కమీషన్ సమర్పించిన నివేదికలో ఉన్న కొన్ని ప్రతిపాదనలు ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్తుకు, ఉపాధ్యాయుల సేవలకు తీవ్ర ప్రభావం చూపే అవకాశముందని ఎస్ టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సిన సమయంలో ఉపాధ్యాయుల జీతాలపై ప్రతికూల వ్యాఖ్యలు చేయడం విచారకరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అనేక ప్రతికూల పరిస్థితుల్లోనూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు బోధనతో పాటు ఎన్నికల విధులు, జనగణన, సర్వేలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అనేక అదనపు బాధ్యతలను కూడా నిర్వహిస్తున్నారని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుల సేవలను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, వారి జీతాలను తగ్గించాలనే సూచనలు చేయడం ఉపాధ్యాయుల మనోబలాన్ని దెబ్బతీసే చర్యగా భావిస్తున్నామని పేర్కొన్నారువిద్యా వ్యవస్థలో నాణ్యత పెరగాలంటే ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణ, ఆధునిక బోధనా సదుపాయాలు, పాఠశాలల మౌలిక వసతులు మెరుగుపరచడం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. అలాగే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేసి పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు.కాబట్టి విద్యా కమిషన్ నివేదికలో ఉపాధ్యాయుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్న సూచనలను ప్రభుత్వం పునఃపరిశీలించాలని, విద్యా సంస్కరణలపై నిర్ణయాలు తీసుకునే ముందు ఉపాధ్యాయ సంఘాలతో సంప్రదింపులు జరపాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ద్వారానే రాష్ట్రంలో విద్యా నాణ్యత పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు

## మాదిగ అమరవీరులకు నివాళి



పరకాల, మార్చి 01, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణ కేంద్రంలోని అమర దామంలో మాదిగ అమరవీరులకు ఆదివారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ మాట్లాడుతూ, మూడు దశాబ్దాలుగా సాగిన ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అనేకమంది మాదిగలు తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. వారి త్యాగాల ఫలితంగానే వర్గీకరణ సాధ్యమై, భవిష్యత్ తరాలకు న్యాయం జరిగే మార్గం సుగమమైందన్నారు. అమరవీరుల ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొచ్చు రవి వర్మ పాల్గొన్నారు.



# కోట గుళ్ళ లో పరకాల సివిల్ జడ్జి సాయి శరత్ దంపతుల పూజలు



గణపురం రూరల్, మార్చి 01 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో హనుమకొండ జిల్లా పరకాల జూనియర్ సివిల్ జడ్జ్ గాండ్ల శాంభవి, సాయి శరత్ దంపతులు ఆదివారం తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ విశిష్టతను జడ్జ్ దంపతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని గోశాలను సందర్శించి గోమాతలకు పండ్లను, దాన బస్తాలను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు నాగరాజు వారిని కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.





# ఎస్సీ వర్గీకరణ పోరాట అమరవీరులకు ఘన నివాళులు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 01 మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణత్యాగం చేసిన మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుఈ కార్యక్రమానికి మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ, భూపాలపల్లి పురపాలక సంఘ ఉపాధ్యక్షులు అంబాల శ్రీనివాస్ మాదిగ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లను ఏ, బి, సి, డి వర్గాలుగా విభజించి చట్టబద్ధత కల్పించాలని జరిగిన పోరాటాల్లో ప్రాణత్యాగం చేసిన పొన్నాల సురేంద్ర మాదిగ, దామోదర్ మాదిగ, మహేష్ మాదిగలను స్మరించుకున్నారు. అలాగే హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసనలో పోలీసుల లాఠీచార్జీలో గాయపడి మృతి చెందిన దర్శనాల భారతి మాదిగను స్మరించారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు అమరవీరుల త్యాగ ఫలితమేనని, ఎస్సీలకు కొనసాగుతున్న పదిహేను శాతం రిజర్వేషన్లను జనాభా నిష్పత్తి ప్రకారం పెంచాలని, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో మాదిగ ఉపకులాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ విజయాన్ని మాదిగ అమరవీరులకు అంకితం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల బిక్షపతి మాదిగ, దోర్నాల రాజేందర్ మాదిగ, అంతడుపుల సురేష్ మాదిగ, మడిపల్లి సుమన్ మాదిగ, నిరుపటి అశోక్ మాదిగ, ఎర్ర భద్రయ్య మాదిగ, సిరిపంగ చంటి మాదిగ, దోర్నాల భరత్ మాదిగ, మంథని చిరంజీవి మాదిగ, మంచినీళ్ళ వైకుంఠం, బోడికల శ్రీకాంత్ మాదిగ, వేమునూరి జక్కయ్య మాదిగ, నామల్ల సంపత్ మాదిగ, కట్కూరి కుమార్ మాదిగ, దోగ్యేల సంపత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలి

భూపాలపల్లి టౌన్ మార్చి 01 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా విద్యాశాఖలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జిల్లా విద్యాశాఖ అధికారిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్ట కార్యకర్త కుసుమ రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.రామకృష్ణ మాట్లాడుతూ, గతంలో పనిచేసిన ఆర్థిక పరిపాలన అధికారి తో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి భూపాలపల్లి పట్టణ నివాస పాఠశాల, జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. భూపాలపల్లి పట్టణ నివాస పాఠశాలల్లో ప్రత్యేక అధికారి గా పనిచేసిన వెంకట నర్సయ్యపై వచ్చిన ఫిర్యాదులపై అప్పటి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా శిక్షణలో ఉన్న ఐఏఎస్ అధికారిని విచారణాధికారిగా నియమించగా, విచారణలో ఆరోపణలు నిజమని నివేదిక సమర్పించడంతో ప్రత్యేక అధికారిని విధుల నుండి తొలగించినట్లు తెలిపారు. అయితే అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి 9 జనవరి 2025 న ఉత్తర్వులు జారీ చేసి, పదిహేను రోజుల్లో విధుల్లో చేరాలని పేర్కొన్నప్పటికీ, ఆయా అధికారి మార్చి 2025లో విధుల్లో చేరి, జనవరి 2025 నుంచే జీతభత్యాలు పొందినట్లు ఆరోపించారు. అలాగే ఆర్థిక పరిపాలన అధికారికి అనుమతి లేకపోయినా గాలి చల్లబరిచే యంత్రం కొనుగోలు చేసి, కొత్త యంత్రాన్ని ఇంటిలో ఏర్పాటు చేసి, పాత యంత్రాన్ని కార్యాలయంలో ఉంచినట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు.జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలకు వినియోగించని నిధులతో అవసరమైన వస్తువులు కొనుగోలు చేయాలని వచ్చిన ఉత్తర్వులను దుర్వినియోగం చేసి, తప్పుడు ధర పట్టికలతో అధిక ధరలకు వస్తువులు కొనుగోలు చేసినట్లు ఆరోపించారు. ఈ అంశాలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ, అదే అధికారిని విచారణాధికారిగా నియమించడం బాధాకరమని పేర్కొన్నారు. ఇప్పటికైనా స్వతంత్రంగా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కుసుమ రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.



## మృతురాలి కుటుంబాని పరామర్శించిన రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి

వెంకటాపురం నూగూరు మార్చి 1 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లావెంకటాపురంమండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మాతృమూర్తి మృతి చెందటంతో, రాష్ట్ర మంత్రివర్యులు రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వెంకటాపురంలోని ఆయన స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి, సంతాపం వ్యక్తం చేయడం జరిగింది.

## గ్రామల్లో జాజరి సందడి



మంగపేట, మార్చి 01, సూర్య(మేజర్ న్యూస్):గ్రామాల్లో జాజిరి ఆటలు.... సందడి చేస్తున్నాయి. చిన్న పిల్లలు, మహిళలు జాజిరి సందర్భంగా ఇంటిఇంటికి తిరుగుతూ ధాన్యం, డబ్బులు సేకరిస్తున్నారు. జాజరి... జాజిరి... జాజిరే ఓయమ్మా, జాజిరి ఆటలు ఆడదామే రాద మ్మా, పందిని సంపిందేవడ్రా... రావణాసురుడి తమ్ముడ్రా, కోతి పుట్టిం దెందుకు... కొమ్మలెక్కే తందుకు, ఈ రన్నా బళ్ళికొండ... ఈరాగంధం పూసుకొని అంటూ సిర్రలు పట్టుకుని చిన్నారులు ఆడుతుంటే మరో వైపు మహిళలు లయబద్ధంగా చప్పట్లు కొడుతూ పాటలు పాడుతున్నారు. ప్రతీ ఏటా హోలీ పండుగగి 10 రోజుల ముందు నుంచి చిన్న పిల్లలు, మహిళలు జాజిరి ఆటలు ఆడుతూ చివరి రోజు వరకు వచ్చిన డబ్బులు, ధాన్యం పంచుకుని, హోలీ రోజు రంగులు కొనుగోలు చేసుకుని పరస్పరం చిన్న పెద్ద తేడా లేకుండా జల్లుకుని అనందంలో మునిగి తేలుతారు.

## మాదిగ అమరవీరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బి.సురేష్ మాదిగ



మహాదేవపూర్ మార్చ్ 1. మేజర్ న్యూస్ సూర్య: మాదిగ అమరవీరుల త్యాగాల ఫలితమే నేడు ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని మహదేవపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ అన్నారు. ఆదివారం బస్టాండ్ ఆవరణలో మాదిగ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితంలో భాగంగా అమరులైన వారికి ఘన నివాళులు అర్పిస్తున్నామని వారి త్యాగం వల్లేనేడు ఎస్సీ వర్గీకరణ ఫలాలు పొందుతున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, బిజెపి నాయకుడు కన్నెబోయిన ఐలయ్య యాదవ్,వార్డు సభ్యుడు గడ్డం స్వామి, దళిత సంఘ సీనియర్ నాయకులు నల్లభూగ ధర్మయ్య, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరు వెంకటయ్య, టౌన్ అధ్యక్షుడు సదానందం, లింగాల కోటయ్య, సమ్మయ్య, జాషువా, ఆర్ఎంపి వైద్యుడు హబీబ్ ఖాన్ తో పాటు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివకుమార్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాయిని





కాజీపేట రూరల్, మార్చి 01, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజీపేటకు చెందిన పోతరబోయిన శివకుమార్ ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. ఈ నేపథ్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదివారం వారి నివాసానికి వెళ్లి శివకుమార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఈ కష్ట సమయంలో తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ అబూబకర్, సీనియర్ నాయకులు అమర్,మట్టెడ కుమార్,లెంకలపల్లి శ్రీనివాస్,పంజాల జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# 47 వసంతాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చెన్నారావుపేట మార్చ్ 1 మెజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 1978 - 79 వరకు చదివిన 9వ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు వారి నుంచి శాశ్వతంగా విడిపోయిన గురువులను, తోటి విద్యార్థులను స్మరించుకొని నివాళులు అర్పించిన అనంతరం గురువులు కంది వీరభద్ర రెడ్డి, సూచన వీరస్వామి మరియు చంద్రశేఖర్ సార్ లను శాలువా, పూలమాలతో సత్కరించి వారి ఆశీర్వాదాలు తీసు కోవడం జరిగింది. ఈ సమావేశంలో గురువులు పూర్వ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 47 సంవత్సరాల క్రితం 9వ తరగతి చదివిన మీరంతా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అన్నారు. 47 సంవత్సరాల క్రితం ఉన్న పాఠశాలలో గురువులు మరియు విద్యార్థుల సంబంధం గురించి, నేటితరం విద్యార్థుల అలవాట్ల గురించి ఆందోళన చెందుతూ విద్యార్థులను భావిభారతానికి అనుకూలంగా తీర్చిదిద్దే విధంగా ఇప్పటి తరం ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీనియర్ సిటిజన్ క్లబ్ మండల ప్రెసిడెంట్ ఈగ సత్యనారాయణ పాల్గొన్నారు.పూర్వ విద్యార్థులు గోల్కొండ అరుణ, సుధారాణి, విజయ, కొడం అరుణ, చందుల దేవమ్మ, పత్తి పూలమ్మ, నల్ల విజయ,బండారు సత్యం, కంది కృష్ణారెడ్డి, పత్తి అనంతరెడ్డి, గట్ల కిష్టయ్య, గంధం బుచ్చి రాములు, ముత్యం సాంబయ్య, గాబ్రియల్, పర్స నరసయ్య పలువురు పూర్వ విద్యార్థులు కలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు.



## కొమ్మాల జాతరను విజయవంతం చేద్దాం

### ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు - కొత్తగట్టు రాజేందర్



గీసుగొండ మార్చి 01 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా లోని గీసుగొండ మండలంలో జరుగనున్న కొమ్మాల గుట్టపై శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతరను ఘనంగా,శాంతియుతంగా నిర్వహించి విజయవంతం చేయాలని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు కొత్తగట్టు రాజేందర్ పిలుపునిచ్చారు. కొమ్మాల గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం జాతరకు వేలాది మంది భక్తులు తరలివస్తారని ఆయన తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రామస్తులు, యువత, సంఘ నాయకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. జాతర విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని రాజేందర్ సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించి, పరిసరాలను స్వచ్ఛంగా ఉంచాలని అన్నారు. సాంప్రదాయ ప్రభ బండ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీలతో కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గీసుగొండ జాతర మన గౌరవం. అందరం కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేద్దాం అని కొత్తగట్టు రాజేందర్ పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి



చెన్నారావుపేట మార్చ్ 1 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త రాజ మల్లమ్మ గత పది రోజుల క్రితం మరణించగా ఆదివారం దశ దిన ధర్మ నిర్వహించగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే దొంతి వారి స్వ గృహానికి చేరుకొని ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులు కుమారుడు కడుదూరి జనార్ధన్ రెడ్డి ని పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలాయి, శ్రీనివాస్ పిసిసి మెంబర్ పెండం రామానంద్,మండల అధ్యక్షుడు సిద్దన రమేష్,నర్సంపేట మున్సిపాలిటీ కౌన్సిలర్లు గ్రామ సర్పంచ్ దార రంజిత్, ఉప సర్పంచ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్ వార్డు సభ్యులు దయ్యాల రాజు, సునీతవెంకన్న, మురహరి, శంకర్ మాజీ సర్పంచులు బండి బాలరాజు, సిద్దన మల్లేశం, స్వామి నాయక్ రాములు నాయక్, లు గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు బాణోత్ రవి నాయక్ చిరంజీవి,కుమారస్వామి, తిరుపతి,బండి దిలీప్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుల్ల అరెస్టు

స్టేషన్ ఘనపూర్, మార్చి01,మేజర్ న్యూస్ (సూర్య ):స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలోని కొత్తపెల్లి గ్రామానికి వెళ్లే దారిలో రిజర్వాయర్ సమీపాన గల మామిడితోటలోకొంతమంది పేకాట ఆడుతున్నారని సమా చారం తెలుసుకున్న ఎస్ఐ పిట్ట రాజేష్ శనివారం మధ్యాహ్నం పేకాటఆడుతున్న స్థావారానికి వెళ్ళి 9 మంది పేకాట రాయుళ్లనుఅరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆదివారం తెలిపారు.అరెస్టైన వారిలో స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రానికి చెందిన మునిగెల యాకన్న,నీరటి కర్ణాకర్,నీల శంకర్,మునిగెల రవి,గోనెల యాదగిరి,మునిగెల ఐలయ్య,నీల కృష్ణ, నీల సాంబరాజు, బాలబోయిన బిక్షపతి ఉన్నారు.వీరివద్దనుంచి 4,220 రూపాయల నగదుతో పాటు 3 ద్విచక్ర వాహనాలను స్వాదీన పరుచుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఇన్నయ్య కుటుంబాన్ని పరామర్శించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి





### ఇన్నయ్య అరెస్టు దుర్మార్గం
### మానవత్వాన్ని నేరంగా చూస్తున్నారా?
### ఉద్యమ సేవలే పాపమా? ఆశ్రమ సేవకుడిపై కేసులు ఎందుకు?
### పేద పిల్లలకు తండ్రిలా నిలిచిన వ్యక్తిని ఎందుకు వేధిస్తున్నారు?
### వారి కుటుంబానికి అండగా ఉంటాం

జఫర్గఢ్, మార్చి 1 మేజర్ న్యూస్ సూర్య:మండలం సాగరం గ్రామానికి చెందిన గాదె ఇన్నయ్య తండ్రి సోలోమాన్ రెడ్డి శనివారం అనారోగ్యంతో మరణించగా. ఆదివారం విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గ్రామానికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2001 నుంచి తెలంగాణ సాధించే వరకు గాదె ఇన్నయ్యతో పాటు వారి కుటుంబం మొత్తం ఉద్యమంలో మమేకమై పనిచేశారు. వారి తండ్రి మరణం చాలా బాధాకరం అన్నారు.ఇన్నయ్యను రెండు నెలలకుపైగా అక్రమంగా అరెస్ట్ చేసి అనేక కేసులు నమోదు చేయడం దుర్మార్గమని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలీసులు అన్యాయంగా వ్యవహరిస్తున్నారు. ఎవరైనా మావోయిస్టుగా చనిపోతే ఆ ఘటనను ఖండించడం మానవత్వం మాత్రమే అని,. ఇన్నయ్య ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. బ్యాక్ పెయిన్తో పాటు శారీరకంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ జైలులో ఉంచడం అన్యాయమని ఎమ్మెల్యే విమర్శించారు. పేద పిల్లలకు సహాయం చేస్తుంటే దాతలను కూడా బెదిరించడం దురదృష్టకరం. సమాజంలో అవసరాలు ఉన్నవారికి ప్రభుత్వం చేయలేనప్పుడు మానవత్వంతో ముందుకొచ్చే వారిని ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు? అదే పాపమా? అదే నేరమా? అని పిల్లలు అడుగుతున్నారనీ భావోద్వేగంగా చెప్పారు.ఇన్నయ్య జైలుకు వెళ్లిన తరుణంలో తల్లిదండ్రులు బెంగతో కన్నుమూయడం మరింత బాధాకరమని పేర్కొన్నారు.

ఆ కుటుంబం తెలంగాణ సాధనలో చేసిన త్యాగాలు ఈ ప్రాంతం మొత్తం తెలుసు. వారి సేవలు అందరికీ తెలుసు. మేము వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అలాగే కె. చంద్రశేఖర్ రావు, కె.టి. రామారావు, టి. హరీష్ రావులతో మాట్లాడి కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వాలు, పోలీసులు ఇప్పటికైనా గమనించి సమాజానికి ఉపయో గపడే వారిని విచ్ఛిన్నం చేయకూడదు. వారి కుటుంబం చిన్నాభిన్నం కాకుండా చూడాలని ఎమ్మెల్యే కోరారు.ఆయన వెంట బీఆర్ఎస్వీ నాయకులు పిన్నింటి విజయ్ కుమార్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, యువజన జిల్లా నాయకులు కేసిరెడ్డి రాకేష్ రెడ్డి, తిడుగు గ్రామ శాఖ అధ్యక్షులు నల్లతీగల రవి, గ్రామ ప్రముఖులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ క్రీడల్లో గణపురం జట్టుకు మొదటి స్థానం

గణపురం రూరల్ మార్చి 01 మేజర్ న్యూస్ సూర్య:గన్ రెడ్డి తిరుపతిరెడ్డి స్మారకార్థం భూపాలపల్లి స్థాయి బాల్ బ్యాట్మెంటన్ క్రీడల్లో గణపురం జట్టుకు మొదటి స్థానం దక్కింది గన్ రెడ్డి తిరుపతిరెడ్డి స్మారకార్థం వారి కుమారులు భూపాలపల్లి జిల్లా స్థాయి బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ రేగొండ రామాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో సీనియర్ క్రీడాకారులు 10 టీములుగా క్రీడల్లో పాల్గొనగా ఈ గణపురం మొదటి స్థానం, రేగొం డ రెండవ స్థానం , మూడవ స్థానం లో వెలిశాల రామ కృష్ణాపురం గెలుపొందాయి. గెలుపొందిన టీములకు షీల్ లను అందజేశారు. ఈ సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడ లను నిర్వహించినందుకు నిర్వాహకులకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.





## గౌడ సంఘం ఆధ్వర్యంలో కౌన్సిలర్ గట్టు సంగీత రమేష్ కు సన్మానం

స్టేషన్ ఘనపూర్, మార్చి 01,మేజర్ న్యూస్ (సూర్య):స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని గౌడ సంఘం కమ్యూనిటీ హాలులో సంఘం ఆధ్వర్యంలో 12 వ వార్డు కౌన్సిలర్ గట్టు సంగీత రమేష్ ను ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గట్టు ఉప్పలయ్య, ఉపాధ్యక్షుడు పులి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బంగ్లా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ఇల్లందుల రాజనారాయణ(నరేష్),మాజీ ఎంపీటీసీ గట్టు రమేష్,గట్టుచేరాలు, గట్టు శివ, తాళ్లపల్లి కుమార్, దుబాయ్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ జన్మదిన వేడుకలు





మహాదేవపూర్ మార్చి 1.మేజర్ న్యూస్ సూర్య: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు జన్మదిన వేడుకలను మహా దేవపూర్ మండల కేంద్రంలోని ఆయన గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనాబాను ఉప సర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్ పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి, మాజీ సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నా య కులు వరప్రసాద్, కట్కం అశోక్, బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు అస్రార్ ఖురేషి, లారీ అసోసియేషన్ అధ్యక్షులు భరత్ రెడ్డి.వార్డు సభ్యుడు నయిామోద్దీన్.చాందు. కృష్ణమూర్తి రాజబాబు.స్థానిక నేతలు పాల్గొని గ్రంధాల చైర్మన్ కోట రాజ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించపోవడం సిగ్గుచేటు

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



మంగపేట, మార్చి 1, సూర్య(మేజర్ న్యూస్):గత సంవత్సరం వడగళ్ల వాన కారణంగా నష్టపోయిన రైతుల కు ఇప్పటి వరకు పరిహారం చెల్లించకపోవడం సిగ్గుచేటు అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో ఎద్దేవాచేశారు. ములుగు జిల్లాలోని గోవింద రావుపేట, ఏటూరునాగారం, మంగపేట మండలాల్లోని రైతులకు పరిహారం అందలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు 10,000 రూపాయలను నష్టపోయిన రైతులకు ప్రకటించి కూడా ఇప్పటివరకు చెల్లించకపోవడం నిరంకుశ వైఖరికి నిదర్శనం అని మండిపడ్డారు. రైతుల కష్టాలను మాటల్లోనే పరిమితం చేయడం తగదని . ప్రకటించిన నష్టపరిహారాన్ని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అప్పుల భారంతో ఉన్న రైతులను మరింత ఇబ్బందులకు గురిచేయడం అన్యాయం అన్నారు . ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. మంత్రులు నియోజకవర్గంలో పర్యటనలు చేస్తున్నారు తప్ప రైతులను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా మంత్రులు మేల్కొని రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

## - ఎస్సీ వర్గీకరణ ఉద్యమ విజయం మాదిగ అమరులకు అంకితం





బచ్చన్నపేట మార్చ్ 1 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టాచ్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మరియు ఎస్సీ ఉపకులాల నాయకుల ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించి జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లుకన్నీటి నివాళులు.త్యాగాలు లేకుండా ఏ పోరాటం గమ్యాన్ని ముద్దాడలేదని పోరాటాలు లేకుండా విజయం ఏనాడు దరి చేరలేదని జాతి మీద చీకట్లు కమ్ముకున్నప్పుడు దండోరా అనే ఒక వేగుచుక్క మాదిగ వాడల్లో అగ్గి పుట్టించింది. అది తరతరాల జాతిని చీకటి పారదోలుతూ జాతికి వెలుగులు తీసుకొచ్చింది. ఈ వెలుగులు సాధించడం కోసం నడిచిన పోరుబాటలో అనేకమంది బిడ్డలు అసువులు బాసారు.నాడు వారి అమరత్వం సాక్షిగా వర్గీకరణను సాధిస్తామని అన్నారు నేడు ఆ ప్రమాణం సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధించి అమరుల ఆశయాలను నెరవేర్చాం .ఎస్సీ వర్గీకరణ ఫలితాలు మాదిగ సమాజం పొందుతున్న వేళ మాదిగ అమరులను మది నిండా తలచుకొని ఘనమైన నివాళులు అర్పిద్దామ్ అని వారి త్యాగాలను ప్రపంచానికి ఎలుగెత్తి చాటి చెప్పుదాంఅని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసరాజశేఖర మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు పాకాల కుమ్మర స్వామి మాదిగ, మండల సీనియర్ నాయకులు బొడ్డు నవీన్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అల్వాల విజయ్ కుమార్ మాదిగ, టౌను ప్రధాన కార్యదర్శి, గంధ మల్ల నాగరాజు, కొల్లూరు సంపత్, చెల్లపురం శ్రీకాంత్ మాదిగ, కొమ్ము శ్రీకాంత్ మాదిగ, అల్వాల మహేష్ మాదిగ, కర్రె శ్రీనివాస్ మాదిగ, గంధమల్ల మల్లేష్ మాదిగ, వీహెచ్పీఎస్ మండల నాయకులు ఆల్వాల స్వామి మాదిగ, బేడ బుడగల జంగాల హక్కుల సమితి మండల అధ్యక్షులు సిరిపాటి రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# తాటిపల్లి కొమురయ్య పార్థివదేహానికి నివాళులు

## - ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నరసింహులు



దేవరుప్పుల మార్చి 01 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్ తండ్రి తాటిపల్లి కొమురయ్య అదే గ్రామానికి చెందిన జీడి నర్సింహులు అనారోగ్య కారణాలతో మరణించగా ఆదివారం వారి పార్థివదేహాలను వేరువేరుగా సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మార్పీఎస్ దేవరుప్పుల మండల అధ్యక్షుడు పడమటింటి నరసింహులు గ్రామ సర్పంచ్ భాషిపాక రాములు సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు పడమటింటి ఏసుపాదం జోగు సుదర్శన్ జోగు మధుసూదన్ జోగు కిరణ్ కుమార్ జేరుపోతుల కిష్టయ్య శ్రీను సుధాకర్ గ్రామస్తులు తదితరులు.

# వార్డు సభ్యులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

## - నేటి నుండి వార్డు సభ్యులకు 1వ విడత శిక్షణ కార్యక్రమం ప్రారంభం

## - దేవరుప్పుల ఎంపీడీవో మేనక పౌడర్

దేవరుప్పుల మార్చి 01 మేజర్ న్యూస్ (సూర్య): వార్డు సభ్యులు ప్రజా సమస్యల పరిష్కానికి కృషి చేయాలని దేవరుప్పుల ఎంపీడీవో మేనక పౌడర్ అన్నారు. దేవరుప్పుల మండల పరిధిలోని 16 గ్రామ పంచాయతీల 140 వార్డు సభ్యులకు 1వ విడత శిక్షణ కార్యక్రమాన్ని నేటి నుండి మార్చి 7వ తేదీ వరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించడం జరుగుతుందని ఆదివారం ఎంపీడీవో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు జరుగుతుందని, సంబంధిత ప్రతి వార్డు సభ్యులు తప్పకుండా పాల్గొనాలని ఎంపీడీవో కోరారు. గ్రామీణాభివృద్ధి, పారదర్శక పరిపాలన, పంచాయతీ రాజ్ వ్యవస్థలపై వార్డు సభ్యులకు శిక్షణ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించడం, నిధుల వినియోగం, ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుధ్య చర్యలు, సంక్షేమ పథకాల అమలు అంశాలపై సభ్యులకు వివరించనున్నట్లు వెల్లడించారు.

# బచ్చన్నపేట మండలంలోనే పాలు

# కొనుగోలు చేయాలని పాడి రైతుల ధర్నా

## - కొన్నే గ్రామం పై పక్షపాతం ఎందుకు.

## - హామీ ఇవ్వడంతోధర్నా విరమించిన రైతులు

బచ్చన్నపేట మర్చి 01 మేజర్ న్యూస్ (సూర్య) కొన్నే గ్రామ రైతుల పై పక్షపాతం ఎందుకు అని గ్రామ విజయ డైరీ చైర్మన్ గుత్తి సంపత్ కుమార్ అన్నారు.జనగామ జిల్లా బచ్చన్నపేట మండల చౌరస్తాలో కొన్నే గ్రామ పాడి రైతులు ధర్నా చేశారు. సుమారు గంట పాటుగా సాగిన ధర్నాలో గ్రామ విజయ డైరీ చైర్మన్ గుత్తి సంపత్ కుమార్ మాట్లాడుతూ కొన్నే గ్రామం నుండి జనగామ కు పాలు తరలించడం వల్ల రైతులు అన్ని రకాల సమస్యలకు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు గంటలకే లేచి పాలు తీసుకురావడం, ఫ్యాట్ తక్కువ రావడం, బిల్లులు సకాలంలో రాకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. ఎన్నిసార్లు ఈ విషయంపై మేనేజర్ డిడి ,సూపర్వైజర్ ,బీఎంసీ చైర్మన్కు, చెప్పిన సమస్య పరిష్కారానికి మార్గం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రక్కన ఉన్న జిల్లాల నుండి పాలు కొనుగోలు చేస్తున్నారు కానీ మా మండలం అయినా బచ్చన్నపేట మండల కేంద్రం కు ఉన్న పాల కేంద్రానికి మాపాలు ఎందుకు తీసుకోవడం లేదని మా గ్రామం అంటే ఎందుకు చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. దాదాపుగా 50 మంది రైతులు పాల్గొన్న ఈ ధర్నా సుమారు గంటసేపు కొనసాగింది. అనంతరం బీఎంసీ చైర్మన్ పూర్ణ జోగా రెడ్డి ,సూపర్వైజర్ నర్ర శ్రీనివాస్ రెడ్డి వచ్చి డిడి తో మాట్లాడడంతో రైతులకు రేపటినుండి పాలు బచ్చన్నపేట కేంద్రంకు కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ గ్రామ చైర్మన్ గుత్తి సంపత్ కుమార్, మాజీ చైర్మన్ ఎలీకట్టే శ్రీనివాస్, డైరెక్టర్లు మేకల స్వామి ,చెరుకు మల్లారెడ్డి, మల్గా సురేష్, పసుల విటల్, చేరవేణు, చల్ల రాజు, కలకుంట్ల కృష్ణ, పిట్టల కనకయ్య, శివకుమార్ ,గుత్తి సిద్ధిరాములు, మల్గ నాగరాజు, చెరకు శ్రీనివాస్ రెడ్డి, యాట నాగరాజు ,జూకంటి సురేష్, లింగారెడ్డి పాల్గొన్నారు.



# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

## - "చలో ఢిల్లీ" పోస్టర్ ఆవిష్కరణలో సర్పంచ్ నర్సింగ రామకృష్ణ



లింగాలఘణపూర్ మార్చ్ 1 మేజర్ న్యూస్ (సూర్య) : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని కరెన్సీ నోట్లపై ముద్రించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన "చలో ఢిల్లీ" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన గౌరవార్థం కరెన్సీ నోట్లపై ఫోటోను ముద్రించడం సముచితమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ పి రాష్ట్ర నాయకులు జేరిపోతుల పరశురాములు సమక్షంలో సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ గుర్రం బాలరాజు గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శి దామెర నాగరాజు మరియు వార్డు సభ్యులు,గౌరిగి సందీప్,బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల అజయ్,నల్ల విల్సన్,వంగ సతీష్, కొమ్మరాజుల రేణుక, కొమురయ్య, తాండ్ర భరత్,వీరితో పాటు నాయకులు రమేష్, బర్ల మైసయ్య, నరేష్, ఉపేందర్, లింగం, గంగాధర్, ఉమాకాంత్,వివిధ కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రచారాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు.

# గిరిజనులంతా ఐక్యమత్యంగా ఉండాలి

- మత్తు పానియాలు,హింసకు దూరంగా....
- నాటి గిరిజన సంస్కృతి నేటి యువతకు నేర్పించాలి
- గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్
- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్
- గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి
- మరిపెడలో ఘనంగా భోగ్ బండారో





మరిపెడ,మార్చి 01,మేజర్ న్యూస్(సూర్య): గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ అని, బంజారా జాతి ఉనికి, మనుగడ,అభ్యున్నతికి ఆయన ఎనలేని కృషి చేశారని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు.ఆదివారం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో సేవాలాల్ కమిటీ చైర్మెన్ గుగులోత్ రవి నాయక్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించి భోగ్ భండార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.తొలుత గిరిజనులంతా సేవాలాల్ చిత్రపటంతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించి భోగ్ బండార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భోగ్ బండార్, గిరిజన సంప్రదాయ నృత్యాలు,పలు పాఠశాల లకు చెందిన విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరిని అలరించాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మత్తు పానియాలు, హింసకు దూరంగా ఉండాలని, గిరిజనులంతా ఐక్యమత్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి,మరిపెడ మునిసిపాలిటీ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,వైస్ చైర్ పర్సన్ కాలం సునీతా రవీందర్ రెడ్డి,జిల్లా నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఇస్లావత్ సుధాకర్,వైస్ చైర్మెన్ ఐలమల్లు,జెడ్ పీ సీఈవో పురుషోత్తం, కౌన్సిలర్లు ఇస్లావత్ తిరుపతి,జాటోతు సురేష్, లూనావత్ రమేష్, పానుగోతు రాములు, మెరుగు రాము, కాంతమ్మ, నీలా లచ్చిరాం,గౌతమ్ రెడ్డి, పట్టణఅధ్యక్షుడు షేక్ తాజోద్దీన్,మరిపెడ నాయకులు కొంపెల్లి సురేందర్ రెడ్డి,అఫ్జల్, రాంలాల్, గంధసిరి అంబరీష, బుచ్చిరెడ్డి,బోర గంగయ్య, కాంగ్రెస్ నాయకులు, అధికారులు జడ్పీసీఈవో పురుషోత్తం, తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో వేణుగోపాల్,ఏవో వీరాసింగ్, ఆర్ఐ శరత్‌చంద్ర,ఎంపీవో సోమ్లానాయక్ పాల్గొన్నారు.

# హలో ఆదివాసీ చలో గుండాల

- మార్చి 08 న అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని విజయవంతం చేయండి
- తుడుం దెబ్బ పిలుపు
- ఏజెన్సీ ఏరియా లో ఆదివాసీ మహిళలు చైతన్యం అవ్వాలి తుడుం దెబ్బ

కొత్తగూడ మార్చి 01 (మేజర్ న్యూస్ (సూర్య) : మార్చి 08న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ, ఆదివాసి మహిళ సంఘం ఆధ్వర్యంలో మార్చి 08 న నిర్వహించ తలపెట్టిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు కొత్తగూడ మండల కేంద్రం నుండి ఆదివాసి ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తుడుం దెబ్బనాయకులు పిలుపునిచ్చారు. అనంతరం కరపత్రాలు వాల్ పోస్టర్లను ఆవిష్కరి ంచడం జరిగింది.ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల రాము మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 08 న జరుపుకుంటారు.ఇది మహిళా హక్కుల ఉద్యమాలతో పాటు సమానత్వం మరియు విముక్తి కోసం మహిళలు చేసిన పోరాటాన్నిగుర్తుచేస్తుంది.అంతర్జాతీయ మహిళా దినోత్సవం లింగ సమానత్వం పునరుత్పత్తి హక్కులు మరియు మహిళలపై హింస మరియు దుర్వినియోగం వంటి అంశాలపై దృష్టి పెడుతుంది.సార్వత్రిక మహిళ ఓటు హక్కు ఉద్యమం ద్వారా ప్రవేశించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం 20వ శతాబ్దం ప్రారంభంలో యూరప్ మరియు ఉత్తర అమెరికాలోని కార్మిక ఉద్యమాల నుండి ఉద్భవించింది.ప్రపంచ వ్యాప్తంగా ఐక్య రాజ్య సమితి ఆదివాసి మహిళల కోసం అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేయడం భారత రాజ్యాంగంలో వివిధ రకాల నిబంధనల ద్వారా స్త్రీలకు కొన్ని హక్కులు ప్రసాదించబడ్డాయి. మరోపక్క భారత రాజ్యాంగం ఆడ మగ సమానత్వాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించింది. ఏజెన్సీ ప్రాంతాల్లో వేల సంవత్సరాలుగా వస్తున్న రైతాంగ రైతుకూలీ మహిళలు తరతరాలుగా భూస్వామ్య దోపిడీ దౌర్జన్యాలకు గురవుతున్నారు. నేడు మనదేశంలో మహిళలు రైతులుగా ఉద్యోగులుగా విద్యార్థులుగా నిరుద్యోగులుగా మహిళలు ఎదుర్కొనే సమస్యలు కుటుంబంలో తల్లి గ తోబుట్టువుగ కూతురుగా ముఖ్యంగా కోడలు గ భార్య గ ఎదుర్కొంటున్న హింస ఆర్థిక సంక్షోభం వల్ల తీవ్రతరం కావడం జరుగుతుంది. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి మహిళలు సమాజంలో ఉన్న అన్ని సమస్యలను రుగ్మతలను తొలగించాలంటే ఆదివాసి మహిళలు సంఘటితమై చైతన్య శక్తిగా ఎదిగి ఆదివాసీ సమాజాన్ని మార్చవలసిన అవసరం ఉన్నది.ఈకార్యక్రమం లో దాట్ల నాగేశ్వర్ రావు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు ఆదివాసీ ప్రజా సంఘాల జేఏసీ జాతీయ నాయకులు, పూనేం సందీప్ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య కొత్తగూడ, తుడుం దెబ్బ నాయకులు సువర్ణపాక రాజేష్, సిద్దబోయిన తిమ్మక్, ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు వాసం నర్సయ్య, పెనక ప్రభాకర్, యాప సంపత్ పాల్గొన్నారు.



# స్వయంగా బాధితురాలు ఇంటికి వెళ్లి ఫిర్యాదు స్వీకరణ

## - దేవరుప్పుల ఎస్ఐ ఊర సృజన్ కుమార్



దేవరుప్పుల మార్చి 01 మేజర్ న్యూస్ (సూర్య): బాధితురాలు ఇంటికి వెళ్లి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసిన దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్. వివరాల్లోకి వెళితే దేవరుప్పుల మండలంలోని చిప్పరాళ్ల బండ తండా కు చెందిన ధరావత్ వినోద తన భర్త నరేష్ శనివారం ఇంట్లో గొడవ పెట్టుకుని ఎక్కడికో వెళ్లి ఇంకా ఇంటికి తిరిగి రాలేదని స్థానిక పోలీస్ స్టేషన్ లో వివరించి తెలుపగా ఆ విషయం తెలుసుకున్న ఎస్ఐ సృజన్ కుమార్ బాధితురాలకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో వారి ఇంటికి వెళ్లి జరిగిన విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకొని స్వయంగా బాధితురాలు వద్ద నుండి ఫిర్యాదు స్వీకరించి వెంటనే కేసు నమోదు చేసుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జల దోపిడిని అడ్డుకుందాం

## - కమిటీ డిమాండ్



గార్ల, 01 మార్చి సూర్య (మేజర్ న్యూస్) మండల కేంద్రం మీదుగా ప్రవహిస్తున్న పాకాల (మున్నేరు) జల దోపిడికి కొందరు పాల్పడుతున్నారని, రైతులతో కలిసి అడ్డుకుందామని మున్నేరు జల సాధన కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం స్థానిక వర్తక సంఘం భవనంలో మొగిలి వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతు సదస్సులో కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గతంలో మున్నేరు ప్రాజెక్టు నిర్మించాలని కోరుతూ.. సారథ్యం వహించిన గోపగాని శంకర్ రావు మున్నేరు పాలేరు లింక్ కెనాల్ ను నిలుపుదల చేయాలని, ఏజెన్సీ ప్రాంత ప్రజల సంక్షేమాన్ని కాంక్షించి మున్నేరు ప్రాజెక్టును ముల్కనూరు సమీపంలో నిర్మించి, రైతులకు సాగునీరు ప్రజలకు తాగునీరు అందించాలని ఆయన అనేక మార్లు ప్రభుత్వాన్ని కోరిన విషయం సర్వత్రా తెలిసిందేనని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తి తోనే ఉద్యమన్ని మరింత ఉధృతం చేద్దామని, జల దోపిడిని అడ్డుకుందామని, రెండు పంటలకు సాగు నీటితో పాటు తాగు నీరు సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నేరు జలసాధన కమిటీ నాయకులు జంపాల విశ్వ, జడ సత్యనారాయణ, గిన్నారపు మురళి తారక రామారావు, కందునూరి శ్రీనివాస్, కత్తి సత్యం, పానుగంటి రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, ఈశ్వర్ , రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి పాల్గొన్నారు.

# గిరిజన జుగ ప్రోగ్రాం కింద విద్యుత్ లైన్ల ఏర్పాటు

## - సర్పంచ్ దాసరి రమేష్



ఖానాపురం మార్చి 01, సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూర్ మండల కేంద్రం నర్సంపేట నియోజకవర్గం గిరిజన, ఆదివాసీ ఆవాస గృహాలకు జుగా ప్రోగ్రాం కింద నూతన విద్యుత్ లైన్ల ఏర్పాట్లను పర్యవేక్షణ చేస్తున్న మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్.ఖానాపురం మండల కేంద్రంలోనీ గిరిజన, ఆదివాసి (ఎస్టీ) ఆవాస గృహాలకు నూతన విద్యుత్ కలెక్షన్లు అందించి వారి ఇండ్లల్లో వెలుగులు నింపాలని "జూగా ప్రోగ్రాం" కింద వేస్తున్న నూతన విద్యుత్ లైన్లను ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ గృహాల్లో భవిష్యత్తులో సైతం విద్యుత్ సమస్యలు పునరావృత్తం కాకుండా "జుగా ప్రోగ్రాం" కింద శాశ్వతంగా ఉండేవిధంగా విద్యుత్ సరఫరా పనులు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎండి అజహార్, భూక్య స్రవంతి-నవీన్, కొమురమ్మ పాల్గొన్నారు.

# ఆత్మకూరు మండల వ్యాప్తంగా మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

**- ఎంఈఎఫ్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అర్షం స్వామి మాదిగ**

**- నద్దునూరి రఘు మాదిగ ఆత్మకూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు**



ఆత్మకూరు మార్చి 01, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల కేంద్రంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేస్తూ వారికి నివాళులు అర్పిస్తూ జోహార్లు తెలిపారు . ఎం ఈ ఎఫ్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అర్షం స్వామి మాట్లాడుతూ మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించి జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు.. కన్నీటి నివాళులు అర్పిస్తున్నాము అన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాట్లాడుతూ మాదిగ అమరవీరుల త్యాగ ఫలాలు తరతరాల జాతి చీకట్లను పారదోలుతూ జాతికి వెలుగులు తీసుకొచ్చింది. ఆ వెలుగులు సాధించడం కోసం నడిచిన పోరుబాటలో అనేకమంది బిడ్డలు అసువులు బాసారు . నేడు సాధించిన వర్గీకరణ ఫలాలను భవిష్యత్తు తరాలకు అందిస్తున్నటువంటి మాదిగ అమరవీరుల త్యాగాల అమరత్వానికి జోహార్లు అర్పిస్తూ జాతి యావత్తు వారి యొక్క ఆశయాలతో ముందుకు సాగుతూ జాతి యావత్తు వారిని స్మరిస్తూ జీవితాంతం రుణపడి ఉంటుంది అన్నారు.

జోహార్లు మాదిగ అమరవీరులకు..!

జోహార్లు ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన దండోరా ముద్దుబిడ్డలకు.. జోహార్లు!! అంటూ నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎస్ఎఫ్ సంఘాలు ,ఆత్మకూర్ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ మాదిగ, ఉపాధ్యక్షులు అర్షం సుధాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కోడేపాక రాజు మాదిగ, సిలువేరు ప్రవీణ్ మాదిగ ,నీరుకుళ్ళ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు అర్షంఅనిల్ మాదిగ ,ప్రధాన కార్యదర్శి కొమ్ముల శరత్ మాదిగ ,గ్రామ నాయకులు అర్షం రేవంత్ ,అర్షం బన్నీ మాదిగ ,అర్షం సన్నీ మాదిగ ,తదితరులు పాల్గొన్నారు

నీరుకుళ్ళ లో మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

నీరుకుళ్ళ ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు అర్షం అనిల్ మాదిగ ఎఆదివారం ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో నీరుకుళ్ళ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అర్షం అనిల్ మాదిగ ఆధ్వర్యంలో గల బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి మాదిగ అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అర్షం బలరాం మాదిగ, ఆత్మకూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ,అర్షం కుమారస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి కొమ్ముల శరత్ మాదిగ,అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ అర్షం సతీష్ మాదిగ, గ్రామ నాయకులు అర్షం సునీల్ మాదిగ,అర్షం ప్రశాంత్ మాదిగ, అర్షం రంజిత్ మాదిగ,అర్షం సురేష్ మాదిగ. నద్దునూరి రాజు మాదిగ, అర్షం రవి మాదిగ,కొంగరి సాంబయ్య మాదిగ,సిలువేరు చింటూ మాదిగ,అర్షం ప్రవీణ్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు



# మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

**- ఎస్సీ వర్గీకరణ ఉద్యమ విజయం మాదిగ అమరవీరులకు అంకితం**

**- ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు నల్ల ఉపేందర్ మాదిగ**

లింగాలఘణపూర్ మార్చ్ 1 మేజర్ న్యూస్ (సూర్య) : సామాజిక,సమానత్వపు పోరులో మాదిగల అస్థిత్వపు, ఆత్మగౌరవ జెండాను చేతబట్టి, భావితరాల భవిష్యత్తు కోసం తమ విలువైన ప్రాణాలను తృణప్రాయంగా వదిలిపెట్టిన మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, ఎమ్మార్పీఎస్ లింగాలఘన్పూర్ మండల ఉపాధ్యక్షులు నల్ల ఉపేందర్ మాదిగ కొనియాడారు.వీరులకు మరణం లేదని, 30 ఏళ్ల ఉద్యమ ప్రయాణంలో జాతికి న్యాయం చేకూర్చడం కోసం, పాలకుల మోసాన్ని సహించలేక యుద్ధం చేస్తూనే అమరులైన యుద్ధ వీరులు మాదిగ అమరులు అని అన్నారు. లక్ష్యసాధన పోరాటంలో అమరులు చూపిన ఉద్యమ స్ఫూర్తి, నిబద్ధత,ఆచరణ,త్యాగనిరతిలు మహోన్నతమైనవని, రేపటి తరం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన అమరులు జాతి హృదయాల్లో ఎప్పటికీ సజీవంగా జీవించే ఉంటారని అన్నారు.ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ సారథ్యంలో అమరవీరుల త్యాగాలు, లక్షలాది మంది కార్యకర్తలు, జాతి ప్రజల పోరాటాల ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమ విజయం మాదిగ అమరవీరులకు అంకితమని అన్నారు. అమరుల ఆశయాల సాధనకై జాతి కోసం, సమాజ హితం కోసం అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కోసం అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమాల పెద్దన్న మందకృష్ణన్న నాయకత్వంలో పోరాడుతామని అన్నారు.మాదిగ అమరవీరులను ప్రభుత్వం ఆదుకోవాలని, అమరుల త్యాగాలను శాశ్వతంగా గుర్తుండిపోయే విధంగా హైద్రాబాద్ నగరం నడిబొడ్డున ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించి అమరుల స్థూపాన్ని నిర్మించాలని, వారి స్మృతులకు గుర్తుగా ఒక మ్యూజియంను ఏర్పాటు చేయాలనీ, అలాగే వారి కుటుంబ సభ్యులకు 25 లక్షల నగదు, ఇల్లు, ఒకరి ఉద్యోగాన్ని కేటాయించి వారి సంక్షేమానికి ప్రభుత్వం ముందుకు రావాలని, తెలంగాణ అమరుల మాదిరిగానే న్యాయం కోసం పోరాడి అమరత్వం పొందిన మాదిగ అమరుల త్యాగాలను కూడా గుర్తించి గౌరవించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నల్ల పెద్ద మైసయ్య మాదిగ, నర్సింగ చంద్రయ్య, యాదయ్య, మల్లేష్ , రాజు పాల్గొన్నారు.



# సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జాతీయ సదస్సును జయప్రదం చేయండి

**- అఖిల భారత రైతు కూలి సంఘం (ఎ ఐ కె ఎమ్ఎస్) జిల్లా అధ్యక్షులు,కార్యదర్శి,**

**- కా, అలకుంట్ల సాయిలు, కా,సిద్ధ బోయిన జీవన్**



కొత్తగూడ మార్చి 01 (మేజర్ న్యూస్ (సూర్య) : సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణం కా,, సిపి రెడ్డి హాల్ (జూబ్లీ క్లబ్) లో జరిగే వంద సంవత్సరాల కమ్యూనిస్ట్ ఉద్యమం సదస్సును జయ ప్రదం చేయాలని సీపీఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ పార్టీ కార్యకర్తలకు అఖిల భారత రైతు కూలి సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి అలకుంట్ల సాయిలు సిద్ధ బోయిన జీవన్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మహా పాద్యాయులు కా,లెనిన్, స్టాలిన్ ల నాయకత్వాన 19 17 అక్టోబర్ 17 న జారిస్ట్ రష్యాలో సోషలిస్టు విప్లవం విజయ వంతమైందన్నారు. ఇది ప్రపంచ చరత్రలో విజయ వంతమైన మొట్ట మొదటి కార్మిక విప్లవ మన్నారు. దీని ప్రభావం ప్రపంచ పూ పలు మూలల్లో ఉన్న కార్మిక- కర్శక, బడుగు జీవుల పై పడిందన్నారు. వివిధ దేశాల్లో ఉంటున్న బ్రిటీష్ వ్యతిరేక ప్రవాస భారతీయుల ను కదిలించింద న్నారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కు 1918 లో నే సోవియట్ దన్నారు. ఇలాంటి వాళు ళ ఇండియా లో కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పాటు గురించి ఆలోచించరన్నారు.తెలంగాణతే భా గా, కయ్యూరు, పెప్పు, బక్సర్, తదితర భూస్వామ్య వ్యతిరేక జరిగిన రైతాంగ పోరాటాల్లో వేలాది మంది వీరోచితంగా పోరాడి అమరులు అయ్యారు అని అన్నారు. వారు ఎర్రజెండా కు వన్నె తెచ్చిన వీరులు, వారందరికీ ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ మరో సారి విప్లవ జోహార్లు అర్పిస్తూ దన్నారు.1944-51 లో సాగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటశీ ప్రపంచ కమ్యూనిస్ట్ ఉద్యమం చరిత్రా పుటలలో ప్రముఖ స్థానం సంపాదించు కుందన్నారు. ఈ పోరాటాన్ని పార్టీ నాయత్వం విరమించడం ద్వారా తీవ్రమైన ద్రోహం చేసిందన్నారు. పార్టీ నాయత్వం ఆది నుండి వర్గ పోరాటం స్థానంలో వర్గ సామరస్య, మితవాద, అతి వాద పంథా లు అనుసరిస్తూ వచ్చిందన్నారు. వంద సంవత్సరాల కమ్యూనిస్టు ఉద్యమం లో దొర్లిన తప్పిదాలు నుండి గుణపాఠాలు తీసుకుంటూ, సమీక్షిస్తూ పురోగామిశీ చు టకు కృషి చేయాలని పార్టీ కొరుతుదన్నారు. మోడీ ప్రభుత్వం అణిచి వే త లు, విప్లహోద్యమన్ని, ప్రజా పోరాటాలను నిరోధించ జలవన్నారు. ఎక్కడ అణిచి వేత ఉంటుందో అక్కడ ప్రతిఘటన అనివార్యంగా ఉంటుదన్నారు. ఇది చారిత్రక సత్యమన్నారు. ప్రజలు ప్రతిఘటన పోరాట మార్గంలో పురోగమించాలని మా పార్టీ కొరుతుందన్నారు.ఇందులో భాగంగానే 2026 మార్చి 05 న ఖమ్మం పట్టణం కా,, సిపి రెడ్డి హాల్ (జూబ్లీ క్లబ్) లో జరిగే వంద సంవత్సరాల కమ్యూనిస్టు ఉద్యమం సదస్సును జయ ప్రదం చేయాలని పిలపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు కా,, జిట బోయిన రామ చంద్రు,కా,, జోగ రణదీర్, కా,, వలపు సాంబ రాజు, కాసర్ల లక్ష్మయ్య, కా,, చల్లా మహేందర్ కా,,పడిగ శ్రీను, కా,,ఫాసా, కా,,పసునూరి రాజ మల్లు, కా,, కొనాకటి కొమరయ్య, కా,, ఐ త శ్రీరాములు, కా,, ఆలుగోజు వెంకన్న, కా,, కట్ల లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో తాగునీటి ఎద్దడి ఉండొద్దు


**- సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్**



కొడకండ్ల, మార్చ్ 01 మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామంలో తాగునీటి ఎద్దడి ఉండవద్దు అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. ఆదివారం గ్రామంలో ఎంపీ కడియం కావ్య నిధుల నుంచి , జీపీ నిధుల ద్వారా మంజూరు చేసిన పైప్ లైన్ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు స్థానిక ఏమ్మెల్యే సహకారం తో ఎంపీ నిధులు 03 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. అలాగే జీపీ ద్వారా కూడా అదనపు లైన్ లను వేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎండీ షన్ను, ఏఎంసి డైరెక్టర్ దేశగని నాగరాజు, మాజీ ఎంపీటీసీ అందే యాకయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రవీందర్,వార్డ్ సభ్యులు ,జీపీ సిబ్బంది సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీరామభద్ర స్వామి దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

- ఘనంగా మర్రిపల్లి శ్రీ రామభద్ర స్వామి కళ్యాణం
- భారీగా హాజరైన భక్తులు.
- త్వరలో డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీ ప్రణవ్ బాబు





కమలాపూర్ మార్చి 01 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల పరిధిలోని మర్రిపల్లి గ్రామంలో గల శ్రీ రామభద్రస్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులతో ఆ ప్రాంతమంతా కిటకిటలాడింది. శ్రీరామభద్రస్వామి కళ్యాణానికి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబుకు ఆలయ కమిటీ,అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఆ స్వామి వారి దీవెనలతో ప్రజలు సంతోషంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మర్రిపల్లిగూడెం లోని డబుల్ బెడ్ రూం ఇళ్లను సందర్శించారు. త్వరలోనే అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిపల్లి గ్రామ సర్పంచ్ రాజు,మార్కెట్ చైర్మెన్ ఝూన్సీ రాణి-రవీందర్,మార్కెట్ డైరెక్టర్లు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఉద్యమ విజయం మాదిగ అమరులకు అంకితం

- ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రాజు మాదిగ




కమలాపూర్ మార్చి 01 మేజర్ న్యూస్ సూర్య : ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన మాదిగ అమరులకు ఉద్యమ విజయాన్ని అంకితం చేస్తున్నామని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రాజు మాదిగ అన్నారు. ఆదివారం కమలాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి శనిగరపు రవీందర్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పోరాటం చేసి జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులను జాతి ఎన్నటికీ మర్చిపోదని కొనియాడారు. త్యాగాలు లేకుండా ఏ పోరాటం గమ్యాన్ని ముద్దాడ లేదని, పోరాటాలు లేకుండా విజయం ఏనాడు దరి చేరలేదని అందుకు నిదర్శనం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటమేనని అన్నారు. జాతి మీద చీకట్లు కమ్ముకున్నప్పుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ దండోరా అనే వేగుచుక్కను చేతబట్టి మాదిగ వాడల్లో అగ్గి పుట్టించి జాతిని మేల్కొనేల చేశారని పేర్కొన్నారు. జాతిపై కమ్ముకున్న చీకట్లను పారద్రోయడం కోసం జరిగిన పోరుబాటలో అనేక మంది మాదిగ బిడ్డలు అసువులు బాసారని,వారి అమరత్వం సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని చెప్పిన మంద కృష్ణ మాదిగ వర్గీకరణ సాధించి అమరుల త్యాగం వృధా కాకుండా చేశారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ఫలాలు పొందుతున్న మాదిగ బిడ్డలు ఎవరు అమరులైన వారిని మర్చిపోకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్ల కుమారస్వామి మాదిగ, కొయ్యడ బిక్షపతి మాదిగ, మాట్ల ప్రవీణ్ మాదిగ, పోగుల మల్లయ్య మాదిగ, శనిగరపు రాజు మాదిగ, చిరంజీవి మాదిగ పాల్గొన్నారు.

## ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు



నల్లబెల్లి మార్చి 1 , మేజర్ న్యూస్ సూర్య,మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో నల్లబెల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పరికి రత్నం మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాల పాటు కొనసాగిన సామాజిక ఉద్యమంలో జాతి కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన దండోరా ముద్దుబిడ్డలను, మాదిగ అమరవీరుల చిత్ర పటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరికి రత్నం మాదిగ మాట్లాడుతూజాతి కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాలుగా పోరాటం చేయడం అదృష్టంగా భావిస్తున్నానని, అమర వీరులైన మాదిగ నాయకులకు వారి ఆశయమైన ఎస్సీ వర్గీకరణను సాధించుకొని నేడు ఫలితాలను జాతి పొందుతున్న ఈ సందర్భంలో మాదిగ అమరుల త్యాగాలను, వారి జ్ఞాపకాలను, వారి పోరాట స్మృతులను గురించి రాబోయే తరాలకు తెలియచెప్పవలసిన అవసరం మన పైన ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు పరికి కోర్నేల్ మాదిగ ,మాజీ ఎంపీటీసీ జన్ను జయరావు మాదిగ, మండల నాయకులు కనుకం నవీన్ మాదిగ, పొడేటి కిషోర్ మాదిగ, గూడెపు భాస్కర్ మాదిగ, కనకం శ్రీకాంత్ మాదిగ, పొడేటి పవన్ మాదిగ, బీసీ నాయకులు బత్తిని మల్లయ్య, సామల దేవేందర్, తంగెళ్ల వేణు, పున్నం ప్రశాంత్ పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో విద్యా కమిషన్ నివేదికకు వ్యతిరేకంగా టిపిటిఎఫ్ నిరసన



మహబూబాబాద్, మార్చి 01, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన విద్యా కమిషన్ నివేదిక విద్యా వ్యాపారాన్ని ప్రోత్సహించే విధంగా ఉందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా శాఖ తీవ్రంగా విమర్శించింది. నివేదికను పూర్తిగా రద్దు చేసి బుట్ట దాఖలు చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు మహబూబాబాద్ పట్టణంలోని కోర్టు సెంటర్ వద్ద బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు భారీ ఎత్తున నిరసన చేపట్టారు. విద్యా కమిషన్ నివేదిక ప్రతులను చెత్తబుట్టలో వేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న 26 వేల ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాల్సింది పోయి వాటి స్థానంలో 2000 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని సిఫార్సు చేయడం విచిత్రమని పేర్కొన్నారు. ఈ సిఫార్సులు అమలు చేస్తే బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆకునూరి మురళి నేతృత్వంలో సమర్పించిన విద్యా కమిషన్ నివేదిక అశాస్త్రీయంగా ఉందని విమర్శించారు. ఉపాధ్యాయ నియామకాలు, పదోన్నతులు, వేతనాల విషయంలో చేసిన సూచనలు అసంబద్ధమని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ శ్రీశైలం, జిల్లా బాధ్యులు చీకటి ఉపేందర్, మల్లెల సాంబయ్య, రాచకొండ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల రక్షణ కోసం ఉచిత క్యాన్సర్ టీకాలు

- వైద్యాధికారి డాక్టర్ కవిత



దంతాలపల్లి, మార్చి 1 మేజర్ న్యూస్ (సూర్య): ఆడబిడ్డల ఆరోగ్యం విషయంలో కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వికల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) ముప్పు నుంచి బాలికలను రక్షించేందుకు ఉచిత హెచ్పివి టీకా పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నెల 28న ప్రారంభం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 నుంచి 15 ఏళ్ల లోపు బాలికలు. రాబోయే తరాలను ప్రాణాంతక వ్యాధుల నుండి కాపాడుత కోసం ఆరోగ్య భారత్' దిశగా వేస్తున్న ఈ అడుగు ఎంతోమంది ప్రాణాలను కాపాడటమే కాకుండా, ఆడబిడ్డల భవిష్యత్తుకు భరోసానిస్తుంది అన్నారు.

## శివాన్ష్ గౌడ్,శివాన్షిక ల పుట్టినరోజు వేడుకకు హాజరైన చిలువేరు సమ్మయ్య గౌడ్



కేసముద్రం,మార్చి1, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం పట్టణ కేంద్రానికి చెందిన రేసు సౌజన్య-శ్రీనివాస్ గౌడ్ ల కుమారుడు శివాన్ష్ గౌడ్, కుమార్తె శివాన్షిక ల మొదటి పుట్టినరోజు వేడుకలు కేసముద్రం మున్సిపాలిటీలోని హరిహర గార్డెన్ లో జరిగాయి.రేసు సౌజన్య- శ్రీనివాస్ గౌడ్ ల ఆహ్వాన మేరకు గోపా డివిజన్ అధ్యక్షులు, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పుట్టిన రోజు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను బహుకరించారు.ఈ వేడుకలో చిలువేరు సమ్మయ్య గౌడ్ తో పాటు పోలేపాక ఉప్పలయ్య, గండి వీరేందర్ గౌడ్, ట్రావెల్స్ సంతోష్, చిలువేరు రాజయ్య గౌడ్, వెంకట్రాంనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాగితోజు స్వర్ణలత పార్థివ దేహానికి నివాళులు అర్పించిన చిలువేరు సమ్మయ్య గౌడ్...



కేసముద్రం,మార్చి1, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలి టీకి చెందిన కాగితోజు స్వర్ణలత శనివారం గుండెపోటుతో మరణించ గా కాగితోజు స్వర్ణలత మృతి పట్ల చిలువేరు సమ్మయ్య గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా గోపా డివిజన్ అధ్యక్షుడు, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆదివారం మృతిరాలి ఇంటికి వెళ్లి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.చిలువేరు సమ్మయ్య గౌడ్ తో పాటు పలువురు కాగితోజు స్వర్ణలత పార్టీదేహానికి నివాళులు అర్పించారు.

## కల్వల మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక







కేసముద్రం, మార్చి1, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలోని కల్వల గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా కూన మల్లేశం ఎన్నికయ్యారు. ఆదివారం కేసముద్రం మున్సిపల్ పరిధిలోని ఎంకే కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన మున్నూరు కాపు సంఘం 35వ వార్షిక సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కూన శ్రీను,కోశాధికారిగా గనె యాదగిరి, ఉపాధ్యక్షులు గా గొట్టం యాకాంతం, సహాయ కార్యదర్శిగా పిన్ని రాము లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు కొంతం శ్రీనివాస్, సింగంశెట్టి ఏకాంతం, పూజరి సూరయ్య, ఆకుల సుధాకర్, సుంకరి వెంకన్న, పాల శ్రీనివాస్, కూన భద్రాద్రి పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సీనియర్ విలేఖరి కన్నుమూత



భీమదేవరపల్లి, మార్చి 01(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం చంటయ్యపల్లి గ్రామానికి చెందిన సీనియర్ విలేఖరి ఎర్రబెల్లి వెంకటరమణారెడ్డి (56) అనారోగ్యంతో ఆదివారం కన్ను మూశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున ఆరోగ్యం క్షీణించడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతిపై ప్రజా ప్రతినిధులు, అధికారులు, జర్నలిస్టులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పార్థీవ దేహానికి నివాళులర్పించి, జర్నలిజం రంగానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

## జనగామ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి పరీక్షల శిబిరం



జనగామ టౌన్ మేజర్ న్యూస్ సూర్య : జనగామ పట్టణ కేంద్రంలో డిజి ఆదేశాల మేరకు మరియు వరంగల్ సిపి ఉత్తర్వులతో, రాజ మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని సన్రైస్ హాస్పిటల్ లో కంటి పరీక్షల శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐ భరత్, ఎస్ఐ రతీష్, ఎస్ఐ చెన్నకేశవులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లను లక్ష్యంగా తీసుకుని కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. రాత్రి డ్రైవింగ్, దుమ్ము, కాలుష్యం వంటి కారణాల వల్ల కంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వారికి తెలియజేశారు.శిబిరంలో భాగంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, చూపు సమస్యలు ఉన్న డ్రైవర్లను గుర్తించి వారికి అవసరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. చూపు లోపం ఉన్న వారికి తక్షణమే కళ్లద్దాలు కూడా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం పట్ల ఆటో డ్రైవర్లు సంతోషం వ్యక్తం చేసి పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల ఆరోగ్యం మరియు రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగించబడతాయని తెలియజేయడం జరిగింది.

## కుక్క కరిచిన వ్యక్తికి తీవ్ర గాయాలు



మరిపెడ,మార్చి 01,మేజర్ న్యూస్(సూర్య):కుక్క దాడిలో వ్యక్తి గాయపడిన సంఘటన మండలంలోని గుండెపుడి గ్రామంలో చోటు చేసుకుంది. ఆదివారం బోడపట్ల మాధవి (40) మిర్చి ఏరిన కూలి పైసలు అడుగుదామని వ్యవసాయ రైతు బింగి వెంకన్న ఇంటి దగ్గరకు వెళ్లారు.అదే క్రమంలో ఇంట్లో ఉన్న కుక్క ఆమె పై దాడి చేసి తీవ్రంగా గాయ పరిచింది.రోడ్డుపై బైకు పై వెళ్తుండగా వాహనదారులను వెంబడిస్తూ ఉంటుందని ఆ దారి గుండా పోయే పాదాచారులను సైతం మొరుగుతూ వెంబడిస్తుందని స్థానికులు తెలిపారు.కుక్క యజమానికి పలుమార్లు గ్రామ పంచాయతీ సిబ్బంది తెలియజేశారు.గ్రామస్తులను ఎలాంటి గాయపరిచిన నేనే బాధ్యత వహిస్తానని గ్రామ సర్పంచ్ కు తెలియజేశాడు.

## మిత్రుల కుటుంబాలను పరామర్శించిన పదవ తరగతి స్నేహితులు

### - అభినందనలను అందుకుంటున్న ఆదర్శ స్నేహబంధం





ఆత్మకూరు మార్చి 01, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలం కామారం గ్రామంలో నెల్లుట్ల గోవర్ధన్ తిరుమలగిరి గ్రామంలోని బూర చక్రపాణి అకాల మృతి చెందినందున విషయం తెలుసుకున్న 1996- 97 పదవ తరగతి బ్యాచ్ తోటి స్నేహితులు మరణించినందున అందరు కలిసి మరణించిన నెల్లుట్ల గోవర్ధన్ కుటుంబాన్ని, బూర చక్రపాణి కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలు తెలుసుకొని గోవర్ధన్ కుటుంబానికి 50 చక్రపాణి కుటుంబానికి 45 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి గోవర్ధన్ కి చక్రపానికి నివాళులు అర్పించారు. ఈ గొప్ప స్నేహానికి ఈ గొప్ప ఔదార్యానికి అందరూ ఇలాంటి స్నేహితులు కలకాలం చల్లగా ఉండాలని దీవెనలు అందిస్తున్నారు. కార్యక్రమంలో కామారం సర్పంచ్ తోట లక్ష్మి - కుమారస్వామి తోపాటుగా మృతుల స్నేహితులు బరుపట్ల కిరీటి, బూర సూర్య ప్రకాష్, బూర బాలకృష్ణ, వై నాల రవీందర్ ,వంగ సురేష్, వంగాల భగవాన్ రెడ్డి, సానబోయిన శ్రీనివాస్, కందికొండ మల్లికార్జున్, తోట దేవేందర్ ,మంతుర్తి రమేష్, రేవూరి శ్యామ్ సుందర్ రెడ్డి, మంద బిక్షపతి, ఎం. ప్రతాపరెడ్డి , కోడూరి రవీందర్, కొంపెల్లి రవీందర్ పెరుమాండ్ల రామకృష్ణ, కే .రవీందర్ రెడ్డి, బూర రామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సీతారామ ఆంజనేయ టెంపుల్ కు స్లాబ్ వేస్తున్న సర్పంచ్ గుగులోతు కైలా రవి నాయక్



నర్సింహులపేట ఫిబ్రవరి 1 సూర్యా మేజర్ న్యూస్. శ్రీ సీతారామ ఆంజనేయ టెంపుల్ కు స్లాబ్ వేస్తున్న సర్పంచ్ కైలా రవినాయక్. ఆదివారం మండలంలోని పకీర తండా గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ సీతారామ ఆంజనేయ టెంపుల్ స్లాబ్ ప్రారంభోత్సవం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గుగులోతు కైలా రవి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోతు కిషన్ నాయక్, నేతవత్ రెడ్యా, గూగులోతు వీర,లావుడ్య ఉదయ్ కుమార్, సొమ్లు, కిషన్, కీమా, బాలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



నల్లబెల్లి, మార్చి 1 , మేజర్ న్యూస్ సూర్య, మండలం లో నాగరాజు పల్లె ముచింపుల రంగాపురం గ్రామాలలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఏడిపై డయాబెటిస్ బాధితులకు అవగాహన అవసరం

## - అవగాహన చికిత్స లేకుంటే కాలు పోయే ప్రమాదం
## - డాక్టర్ శ్రీకాంత్ రాజు

హనుమకొండ, మార్చి 01, డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పిఏడి) పై అవగాహన అత్యవసరమని సీనియర్ కన్సల్టెంట్ వాస్క్యులర్ సర్జన్ ఎండోవాస్కులర్ సర్జన్, క్లీనికల్ డైరెక్టర్ యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ యూనిట్) డాక్టర్ ఎస్ శ్రీకాంత్ రాజు అన్నారు. ఆదివారం హనుమకొండలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డయాబెటిస్ ఉన్నవారిలో పిరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పిఏడి) సమస్య వేగంగా పెరుగుతోందని, డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు. డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని, అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డాక్టర్ శ్రీకాంత్ రాజు స్పష్టం చేశారు.




# పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి




కేసముద్రం,మార్చి 1 మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో అంబేద్కర్ సెంటర్లో ఎం సి పి ఐ యు పార్టీ, ఏఐసిటి యు కార్మిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గత 2025 సంవత్సరంలో వరదల మూలంగా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఎం సిపిఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ము గత 2025 సంవత్సరంలో ఖరీఫ్ పంటలప్పుడు వరదలు రావడం జరిగిన నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వము అగ్రికల్చర్ అధికారుల ద్వారా సర్వే నష్టాన్ని చేయించి కాలం గడిచి పోతున్న ఇంతవరకు నష్టపరిహారము చెల్లించక పోవడం సమంజసం కాదని రైతాంగ సంక్షేమమే మా ధ్యేయమని చెప్పు కుంటున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయడం తప్ప ఆచరణలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి నష్టపరిహారం చెల్లించేంత వరకు పోరాటాలు కొనసా గిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పలుస సంపత్,బట్టు మురళి, నరేష్, వెంకన్న,గాదె యాక స్వామి,కంచ కుమారస్వామి,ఎల్లయ్య,జనిగల రవి పాల్గొన్నారు.

# ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం



కేసముద్రం,మార్చి 1, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యం లో ఆదివారం మాదిగ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజ్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమం చేసిన మాదిగ అమరవీరులను గుర్తు చేస్తూ ఏబిసిడి వర్గీకరణ కోసం తమ ప్రాణాలను త్యాగం చేసి వర్గీకరణ సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ కు ఉందని,ఈ ఘనత వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరవీరులకు దక్కుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు వల్లందాసు శ్రీనాథ్ మాదిగ, ఏర్పుల లెనిన్ మాదిగ ,మహేష్,ఈదురు సామెల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నేడు చలో జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ కార్యాలయం

## - హనుమకొండ జిల్లా విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కు విద్యుత్ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా వినతి పత్రం
## - తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర నాయకత్వం టీజీ ఎన్పీడీసీఎల్ కంపెనీ ఆన్ మ్యాన్ కార్మికులకు పిలుపు
## - తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ -సిఐటియు ఆన్ మ్యాన్ విద్యుత్ కార్మికుల హనుమకొండ జిల్లా అధ్యక్షులు బూర వరుణ్



ఆత్మకూరు మార్చి 01, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ - సిఐటియు రాష్ట్ర నాయకత్వం టీజీ ఎన్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్ష కార్యదర్శుల ఆదేశాల మేరకు నేడు అనగా మార్చి రెండో తారీకు సోమవారం మధ్యాహ్నం లంచ్ అవర్ లో ఆన్ మ్యాన్ విద్యుత్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల కోసం వాటి పరిష్కారమే లక్ష్యంగా నిరసన కార్యక్రమం చేయుటకు హనుమకొండ జిల్లా విద్యుత్తు సూపర్డెంట్ ఇంజనీర్ కు మెమోరాండం అందించుటకు ఆన్ మ్యాన్ కార్మికులు పెద్ద సంఖ్యలో రావాలని పిలుపునిస్తున్నట్లు తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్- సిఐటియు హనుమకొండ జిల్లా అధ్యక్షులు బూర వరుణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రైవేటు స్థలాన్ని కబ్జా చేయడానికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను వాడుకోవడం సిగ్గుచేటు

## - కాకతీయ యూత్ క్లబ్ ప్రెసిడెంట్ నల్లగొప్పుల రాజేష్ గౌడ్
## - పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు





కేసముద్రం,మార్చి 1, మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, కాట్రపల్లి గ్రామంలో ఉన్న ప్రైవేటు స్థలాన్ని ఆక్రమిం చుకోవడానికి కొంతమంది వ్యక్తులు అంబేద్కర్ ను అడ్డుపెట్టుకొని ఎకరం స్థలాన్ని కబ్జా చేసినట్లు కాకతీయ యూత్ క్లబ్ ప్రెసిడెంట్ నల్లగొప్పుల రాజేష్ గౌడ్ ఆరోపించారు. రాత్రికి రాత్రే అంబేద్కర్ విగ్రహాన్ని దొర్లించు కుంటూ, అవమానకరంగా తీసుకొని వచ్చి,మోకాళ్ళ లోతు వరకు పూడ్చి ప్రైవేటు స్థలంలో పెట్టారని ఆయన ఆరోపించారు.ఈ విషయానికి సంబంధించి, సదరు స్థలానికి సంబంధించిన కాకతీయ యూత్ అసోసియేషన్ సభ్యులు స్థానిక కేసముద్రం పోలీస్ స్టేషన్లో ఆదివారం లిఖితపూ ర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.భారత రాజ్యాంగ నిర్మాతకు జరిగిన ఈ అవమానాన్ని ఖండిస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన తెలిపారు. ప్రైవేటు స్థలాన్ని ఆక్రమించడానికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని అవమానకరంగా తీసుకువచ్చి మోకాళ్ల లోతు వరకు పాతిపెట్టిన వ్యక్తులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాకతీయ యూత్ వారు కోరుతు న్నట్లు కాకతీయ యూత్ క్లబ్ ప్రెసిడెంట్ నల్లగొప్పుల రాజేష్ గౌడ్ తెలిపారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శ్రీ వాన కొండయ్య దేవస్థానం నూతన కమిటి ఎన్నిక



దేవరుప్పుల మార్చి 01 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామ శ్రీ వాన కొండయ్య లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఉత్సవ నూతన కమిటీని నియమించిన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీరెడ్డి. ఈ సందర్భంగా నూతన కమిటీ చైర్మన్ గా మాసంపెల్లి భాస్కర్, వైస్ చైర్మన్ గా కడబోయిన శ్రీనివాస్, జనరల్ సెక్రటరీలుగా పాముకుంట చొక్కయ్య, సంపంగి యాకరాజు, కోశాధికారిగా భాషిపాక పరుశరాములు, సభ్యులుగా నర్సింహా, రమేష్, కొండయ్య, అనిల్, యాకయ్య, యాదయ్య, శ్రీనివాస్, కనకయ్య, మహేష్, కుమార్ లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని నియమించినందుకు కమిటీ సభ్యులు ఎమ్మెల్యే యశస్వినికి, ఝాన్సీరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాటిపల్లి మహేష్ తండ్రి పార్థివదేహానికి నివాళులు కుటుంబానికి పరామర్శ

## - బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి





దేవరుప్పుల మార్చి 01 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్ తండ్రి తాటిపల్లి కొమురయ్య అదే గ్రామానికి చెందిన జీడి నర్సింహులు అనారోగ్య కారణాలతో మరణించగా ఆదివారం వారి పార్థివదేహాలను వేరువేరుగా సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి. వారి వెంట ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్ సింగ్ నాయక్ మండల అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు మండలం ముఖ్య నాయకులు ఏల సుందర్ సీనియర్ నాయకులు ఆలకుంట్ల యాదగిరి అనంతోజు కృష్ణమూర్తి కోతి ప్రవీణ్ వంగ అర్జున్ మల్లారెడ్డి కుతాటి నరసింహులు గండిపల్లి యాకయ్య కారుపోతుల బిక్షపతి పాము మోహన్ మాచర్ల బాబు పరశు రాములు మహేందర్ నాయక్ సురేష్ నాయక్ మండల పార్టీ నాయకులు యువజన నాయకులు గ్రామ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర కమిటీ సభ్యునిగా తిరుపతి ఎంపిక



భీమదేవరపల్లి, మార్చి 01 (మేజర్ న్యూస్ సూర్య): మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) కేంద్ర కమిటీ సభ్యునిగా మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మాదం తిరుపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 23, 24 తేదీల్లో రాజస్థాన్ రాష్ట్రం జోద్‌పూర్‌లో జరిగిన జాతీయ ఐక్యత సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజల కోసం, ముఖ్యంగా కార్మికులు, రైతుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానన్నారు. పార్టీ సిద్ధాంతాలు, విలువలను కాపాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లాభాలు పొందేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనబెట్టి కుల, మత, ప్రాంతాల పేరుతో ప్రజలను విభజించడం సరికాదన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ప్రజల హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## మాదిగ అమరవీరులకు నివాళి



భీమదేవరపల్లి, మార్చి 01 (మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో ఆదివారం మాదిగ అమరవీరులకు మండల మాదిగ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ, మూడు దశాబ్దాలుగా సాగిన ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అనేకమంది మాదిగలు తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. వారి త్యాగాల ఫలితంగానే వర్గీకరణ సాధ్యమై, భవిష్యత్ తరాలకు న్యాయం జరిగే మార్గం సుగమమైందన్నారు. అమరవీరుల ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్, ఎంఎల్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధుకర్, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ సురేష్, మాజీ ఉపసర్పంచ్ రాజు, మాజీ చైర్మన్ మాడుగుల అశోక్, బిక్షపతి, చక్రపాణి, స్వామి, సుధీర్, చిరంజీవి, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

## ఘనంగా రామకృష్ణ విశ్వవిద్యాలయం హై స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

### - అతిథులుగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



బచ్చన్నపేట: మార్చ్ 01 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండలంలోని రామకృష్ణ విశ్వవిద్యాలయం 25 సంవత్సరాల విజయవంతమైన ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ సిల్వర్ జూబ్లీ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించింది. విద్యా ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు భారీగా హాజరై వేడుకలకు మరింత శోభను చేకూర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మరియు బచ్చన్నపేట సర్పంచ్ ఆల్వాల నర్సింగరావు హాజరై, పాఠశాల ప్రిన్సిపల్ నిమ్మ రాంరెడ్డి , కరస్పండ్ టు కరికే ఊర్మిళ ప్రసాద్ల తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత 25 సంవత్సరాలుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, సమాజానికి విలువైన పౌరులను తీర్చిదిద్దుతున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. విద్య అనేది వ్యక్తిత్వ వికాసానికి పునాది అని, ఈ సంస్థ అనేక మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిందని ప్రశంసించారు. సర్పంచి నర్సింగరావు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు అలవరచుకోవాలని సూచించారు. సమాజ నిర్మాణంలో విద్యా సంస్థల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు, దేశభక్తి గీతాలతో ప్రేక్షకులను అలరించారు. 25 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని ప్రతిబింబించే ఫోటో ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యా యులను, పూర్వ విద్యార్థులను సత్కరించారు. విద్యా సేవలో రామకృష్ణ విశ్వ విద్యాలయం మరో మైలురాయిని చేరుకోవడం పట్ల ప్రాంతీయ ప్రజలువిద్యా సేవలో రామకృష్ణ విశ్వవిద్యాలయం మరో మైలురాయిని చేరుకోవడం పట్ల ప్రాంతీయ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. విద్యా సేవలో రామకృష్ణ విశ్వవిద్యాలయం మరో మైలురాయిని చేరుకోవడం పట్ల విద్యార్థుల తల్లి దండ్రులు హర్షంవ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లిలో కోతుల బెడద

### - పంచాయతీ చర్యలు



భీమదేవరపల్లి, మార్చి 01 (మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండల కేంద్రంలో కోతుల బెడద తీవ్రరూపం దాల్చడంతో గ్రామ పంచాయతీ చర్యలు చేపట్టింది. గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి ఆధ్వర్యంలో కోతులను పట్టించి అడవుల్లోకి తరలిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో పట్టిన కోతులను బూడిదిగట్టు సమీపంలో వదిలిపెట్టడంతో గ్రామంలో కోతుల సంఖ్య పెరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. కోతులు పంటలను నాశనం చేయడంతో పాటు ప్రజలపై దాడులకు దిగుతున్నందున భయాందోళన నెలకొంది. ప్రజల అభీష్టం మేరకు కోతులను పట్టించి అడవుల్లోకి తరలించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు సర్పంచ్ మాచర్ల కుమారస్వామి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కంది చైతన్య రెడ్డి

### - కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి..





చెన్నారావుపేట మార్చ్ 1 మెజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండల కేంద్రంలో బిర్ఎస్ కి భారీ షాక్ తగిలింది...మండలానికి చెందిన బిఆర్ఎస్ అధికార ప్రతినిధి కంది క్రిష్ణ చైతన్య రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు సింతర రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు..ఆయన తో పాటు మాజీ సర్పంచ్ విజయరామరాజు, మండల నాయకుడు జున్నుతుల మహేందర్ రెడ్డి, అడుప రమేష్,అశోక్,సాంబయ్య తో పాటు సుమారు 50 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరగా వారికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ పార్టీలో చేరిన నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపి వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు ..అలాగే మండల కేంద్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే విధంగా సహరిస్తానని వారు అన్నారు..ఈ సందర్భంగా మండల అధికార ప్రతినిధి కంది చైతన్య రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని గ్రామాన్ని అభి వృద్ధి చేయడమే నా ధ్యేయంగా భావించి కాంగ్రెస్ పార్టీలో చేరానని ఆయన అన్నారు....ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్,మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు,మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్,మండల కోశాధికారి చిప్ప లక్ష్మన్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్లు రంజిత్,బుజ్జి,సురేష్,ఉమా మోహన్, సంధ్య, మహేందర్,పత్ని గుగులోత్ నీల,బాలు నాయక్ ,ఉప సర్పంచ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, ఉప సర్పంచ్ దొంతి శ్రీను నాయకులు ప్రతాప్ రెడ్డి,బొంత శ్రీను,కుండే కుమార స్వామి, మెంతుల రమేష్, రవి నాయక్,గుగులోత్ నాని, ఆయా గ్రామాల కాంగ్రెస్ అద్యక్షులు రవి నాయక్,ఈరగొని అశోక్,రాజశేఖర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..